వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 17, జనవరి 2024
16 పేజీలు

# సంక్షేమ ఫలాలతో ఆర్థిక ప్రగతి కనిపించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



హబూబాబాద్, ప్రభాతవార్త

ప్రభుత్వం నిరుపేదల ఆర్థిక ప్రగతిని పెంచేందుకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం ఐడిఓసిలో విద్య పటిష్టతకు కృషిచేస్తున్న పలు సంక్షేమ శాఖల పనితీరును లోకల్ బాడిస్ అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌తో కలసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్

16లో...

# సల్లంగా సూడు.. మల్లన్న

## మల్లేడోస్తం





- ఎప్పుడు లేనంతలా... భక్తుల తగ్గుముఖం
- వివిపి టికెట్ల జారీ చర్చానీయాంశం..
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మార్నేని వంశీయుల పెద్దబండి రథం
- ఊరేగింపు డీజే నడుమ చిందులేసిన యువత

ఐనవోలు, ప్రభాతవార్త

ఐలోని మల్లన్న దండాలో మమ్మే లు మాస్వామి సల్లంగా సూడు కోరిన కోర్కెలు తీరితే కోడెను కడుతారు. తీరితే గండా దీపం పెడుతాం పంటలు పండితే పట్నాలు వేస్తాం పిల్లజెల్లా సల్లంగుంటే మల్లె డొచ్చి శేవలు తీస్తాం..అంటు సంక్రాంతి పర్వదినం రోజున ఐన వోలు మల్లికార్జున స్వామిని భక్తులు వేడు కున్నారు. తెలంగాణ జాన పదుల జాతరగా పేరుగాంచిన ఐలోని శ్రీమల్లి కార్జున స్వామి దేవాల యంలో బ్రహ్మోత్స వాలు (జాతర)కు మకర సంక్రాంతి రోజున రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకునే భక్తులు ఎప్పుడు లేనంతలా తగ్గుముఖం పట్టారు. భక్తులు దేవున్ని పూనుతు వల్లుబండపై వరం పట్టారు. గజ్జల లాగులు అల్లిన దుస్తులను ధరించి శివసత్తులు భక్తి తన్మయత్వంతో సర్వం మల్లన్నను తపిస్తూ శివం పూనకాలతో ఊగుతూ గంతులు వేస్తూ తమ భక్తిని చాటారు. ఆలయ పరిసరాలలో






వివరాలు 2లో..

# మండుతున్న నిత్యావసర... ధరల బాదుడు

- సామాన్యుడిపై పెనుభారం
- పదిహేను రోజుల్లో భారీగా హైక్
- దిగుబడి పడిపోవడమే కారణం



ప్రభాతవార్త, వరంగల్ :

ఏం కొనేటట్లు లేదు.. ఏం తినిటట్లు లేదని మధ్య తరగతి కుటుం బం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, కారం, పసుపు, ఉప్పు, పుప్పు ఇలా ఏది చూసిన ధరలు హైక్ అయ్యారు. గత ఏడాది నాలుగు సార్లు నిత్యా వసరల వస్తువుల ధరలు పెరిగినా ఇంత పెద్ద మొత్తంలో ఎన్నడూ పెరగలేదని వ్యాపారులు, వినియోగ దారులు వాపోతున్నారు.

**నోరెళ్లబెడుతున్న సామాన్యులు**

గత నెలలో రూ.130 కిలో ఉన్న కంది పుప్పు ఇప్పుడు రూ.170 వరకు చేరుకున్నాయి. చింతపండు అయితే రూ.70 నుంచి రూ. 120కి అమాంతం పెరిగింది. ఎల్లిగడ్డ అయితే ఏకంగా రూ.200 నుంచి రూ.340కి పెరిగింది. జిలకర్ర కిలో ధర చూస్తే ఏడాదిలో రూ.200 నుంచి రూ. 550కి పెరిగింది. ఇలా కారం పొడి, ఎండు మిర్చి, నువ్వులు. శనగలు, పల్లీలు, పామాయిల్ తదితర ప్రతీ నిత్యావసర ధరలన్నీ ఆకాశన్నంటుతున్నాయి.

**ఏ పూటకు ఆపూట..**

సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు ధరలు శరా ఘాతంగా మారాయి. గత నెలకు ఈ నెలకు 50 శాతం అదనపు ఖర్చులు మీదనపడుతున్నాయని

వివరాలు 2లో..



కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

16 పేజీలో...

# నీతి అయోగ్‌తో మండల ప్రగతి... కనిపించాలి

మహబూబాబాద్, ప్రభాతవార్త

గంగారం మండలంలోని నీతి అయోగ్ కార్యక్రమం అమలు తీరు కనిపించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలో కేంద్రప్రభుత్వం ద్వారా నీతి అయోగ్ 7అంశాల కింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లేనిన్ వత్సవ్‌తో కలసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య, వైద్యంపై ప్రధాన దృష్టి పెట్టాలన్నారు. అధికారుల క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయో లేదో క్షున్ణంగా పరిశీలించాలని మండల సమావేశాలు నిర్వహిస్తూ నివేదికలను కోరాలన్నారు. ప్రధానంగా అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై దృష్టి పెట్టాలని అదేవిధంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల పనితీరును సమీక్షించా లన్నారు. గత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధిని క్షణ్ణంగా పరిశీలించా లన్నారు. పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, వైద్య కేంద్రాలలో, విద్యుత్ కనెక్షన్‌లు, మరుగుదొడ్లు, నీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలన్నారు. అంటువ్యాదులు ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మండలంలో

# సల్లంగా సూడు మల్లన్న, మల్లేదొస్తం

**మొదటి పేజీ తరువాయి :**

శివ నామ స్మరణతో శివసత్తుల పూనకాలు... డప్పుచప్పుళ్లు.. డమరుక నాదాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. భక్తులు బోనాలు చేసి ఎల్లమ్మ దేవతకు, మల్లికార్జునస్వామికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి మల్లన్నను స్తుతించారు. బోనాలపై దీపాలు వెలిగించి శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. వివిఐపి దర్శనం టికెట్ ఒక్కరికి రూ.500లు చెల్లించాలని ఆలయ అధికారులు జారీ చేయగా ఒకే టికెట్ కౌంటర్ ఉండగా అందులో ఉత్సవ కమిటీ సభ్యుడు తిష్టవేసి పెత్తనం చెలాయిస్తూ వారి



ఇష్టా రీతిలో నచ్చిన వ్యక్తులను పంపించి మిగిత వారితో టికెట్లు కొనుగోలు చేసేలా ఇబ్బందు లకు గురి చేయడంతో అసహనం వ్యక్త ం అయింది. కాగా కొంతమంది అధికారులు టికెట్లు లేకుండానే దర్శ నాలు చేయించారు. వివిఐపి టికెట్ కొను గోలులో కొందరికి ఒకలా మరికొందరికి ఇంకోలా ఉండేలా వ్యవహరించడంతో స్థానికులు ఇబ్బం దులు పడ్డారు. ఆలయ అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగాశ్రమించి మల్లన్న సేవకులుగా ఉన్న ఐనవోలు, ఒంటిమామిడిపల్లి గ్రామస్తులకు ప్రాధాన్యత లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురి చెందారు. ఇలాంటి నిర్ణయాలతో స్థానికులను అగౌర వర్చడం సరైంది కాదని వారి అభిప్రా



యాలను వ్యక్తం చేశారు. ఆలయ గర్భాలయంతో పాటు మరి కొన్ని చోట్ల విధుల్లో ఉన్న పోలీసులు తమ ఇష్ట రీతిలో నోటి దురుసుతో ప్రవర్తించారని భక్తులు ఆగ్రహానికి గురయ్యారు. కాగా ఆలయ ఉత్తర ద్వారం వద్ద పోలీసులు విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తూ కునుకు పాటు తీశారు. గతంలో పోలీస్ బాస్‌గా ఉన్నాయన ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నాడనే దీమాతో మాకేం కాదులే అన్న రీతిలో పోలీసులు వ్యవహరించారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావులు సోమవారం స్వామివారిని దర్శించుకోగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య మంగళవారం ఆలయానికి చేరుకోగా వీరికి ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావులు, అర్చ కులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నాక తీం ర్థప్రసాదాలు అందజే శేషవస్త్రాలతో సత్క రించారు. అలాగే సోమవారం హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శుక్లా జాతర నిర్వహణను పర్యవేక్షించి పారిశుద్ధ్యం, త్రాగునీరు పట్ల పలు సూచనలు చేశారు. పురవీధుల్లో పెద్దబండి రథం ఊరేగింపు... డీజే నడుమ చిందులేసిన యువత...ప్రతి ఏటా మార్నేని వంశీయులు శ్రీమల్లికార్జునస్వామివారికి పెద్దబండి(రథం) కట్టడం ఆనవాయితీ. అందులో భాగంగా ఈ ఏడాది డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రా వు, ఎంపీపీ మధుమతి స్వగృహంలో పెద్దబండి రథాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. డప్పు చప్పుళ్ల డీజే నడుమ మహానివేదనతో పురవీధుల మీదుగా బయలుదేరి ఆలయానికి వస్తున్న పెద్ద బండి రథానికి మహిళలు మంగళహారతులు పడుతూ కొబ్బరి కాయలు కొడుతూ స్వాగతం పలికారు. పెద్దబండి చూడడానికి భక్తులు భారీగా తరలివచ్చి డీజే నడుమ యువకులు కేరింతలతో చిందు లేశారు. పెద్దబండి రథాన్ని తీసుకొచ్చిన డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావును ఆలయ ఈవో అద్దంకి నాశ్వర్‌రావు శాలువాతో సత్కరించారు.

**కట్టుదిట్టమైన పోలీసుల సేవలు బేష్...**

మల్లికార్జుస్వామి జాతరకు లక్షలాదిగా తరలి వచ్చిన భక్తుల శాంతిభద్రతలను కాపాడుటకు



వరంగల్ సిపి అంబర్ కిశోర్ ఝా, పర్వతగిరి సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ గైకడి అనిల్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీసులు సేవలు అందించారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు మృతి

ప్రభాతవార్త ఎల్కతుర్తి:





ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన గూనిగంటి తిరుపతి (42) సోమవారం ఉదయం ఎప్పటిలాగానే తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న సమయంలో మోకు జారి పైనుంచి పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు కామన్‌గా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న సమయంలో మోకుదజారీ కింద పడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో భార్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపారు. మృతుని భార్య సరిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## మండుతున్న నిత్యావసర ధరలు

**మొదటి పేజీ తరువాయి :**

గత నెలలో రూ.130 కిలో ఉన్న కంది పప్పు ఇప్పుడు రూ.170 వరకు చేరుకున్నాయి. చింతపండు అయితే రూ.70 నుంచి రూ. 120కి అమాంతం పెరిగింది. ఎల్లిగడ్డ అయితే ఏకంగా రూ.200 నుంచి రూ.340కి పెరిగింది. జీలకర్ర కిలో ధర చూస్తే ఏడాదిలో రూ.200 నుంచి రూ. 550కి పెరిగింది. ఇలా కారం పొడి, ఎండు మిర్చి, నువ్వులు, శనగలు, పల్లీలు, పామాయిల్ తదితర ప్రతీ నిత్యావసర ధరలన్నీ ఆకాశన్నంటుతున్నాయి.

**ఏ పూటకు ఆపూట..**

సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు ధరలు శరాఘాతంగా మారాయి. గత నెలకు ఈ నెలకు 50 శాతం అదనపు ఖర్చులు మీదన పడు తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కూరగాయలు, చికెన్, మటన్, కోడి గుడ్డు ధరలు కూడా మండి పోతున్నాయి. ఇంత ధరలు పెట్టి ఏమీ కొనలేమని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. పేద కుటుంబాలైతే ఏ పూటకు ఆపూట అన్నట్లుగా కాలం గడుపుతున్నారు. ఉత్పత్తులు పడిపోవడంతోనే ధరలు విపరీతంగా పెరిగాయని వ్యాపారులు తెలుపుతున్నారు. దీనిని ఆసరగా చేసుకుని కొందరు వ్యాపారులు బ్లాక్ చేసి ధరలు పెంచుతున్నారని సామాన్యులు ఆరోపిస్తున్నారు. నానాటికి పెరుగుతున్న ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉందని వినియోగదారులు కోరుతున్నారు. పౌరసరఫరాలు అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ధరల నియంత్రణ అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు

**బహుమతులు ప్రదానం చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్**

నడికూడ,ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి భహుమతులు ప్రధానం చేశారు. మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో ఎంపిటిసి బుర్ర దీప-దేవేందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళలు ఉత్సాహంతో పాల్గొన్నారని అన్నారు. ముగ్గుల పోటీలో మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం అభినంద నీయమన్నారు. ఇందులో భాగంగా మొదటి భహుమతి మంచోజుల అనూష. రెండవ బహుమతి రామగిరి సంధ్య, మూడో భహుమతి మడుగుల అశ్విత వీరితో పాటు 52 కన్సోలేషన్ భహు మతులు ప్రధానం చేశారు. మండలంలో సేవకుడిగా ఉంటానని ఈ సం దర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమార స్వామి, కార్యదర్శి రాజు, పార్టీ సీనియర్ నాయ కులు, యూత్ నాయకులు, గ్రామ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

- మోదీ నాయకత్వంలో మూడోసారి అధికారం
- ప్రతి పథకం ప్రజలదరికి చేరాలి
- చిమ్మపుడిలో ఉజ్వల గ్యాస్ పథకం
- బ్యాంకు అధికారులచే జన్‌ధన్ ఖాతాలు
- ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు జారీ
- కేంద్ర మంత్రి బి.యల్.వర్మ పిలుపు

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి :**

భారత సంకల్ప వికాస్ యాత్రను పురస్కరించుకొని కేం ద్రంలోని నరేంద్రమో దీ నాయ కత్వంలో చేపడు తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యపరచి విస్తృ తంగా ప్రచారం చేయాలని కేంద్ర మంత్రి బి.యల్.వర్మ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా రఘు నాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామ పంచాయితీ కా ర్యాలయం వద్ద సంకల్ప యాత్రలో భాగంగా ఉజ్వల గ్యాస్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి పనులు, ప్రతి పథకం ప్రజలందరికీ చేరాలని కోరారు. ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టడం ఒక ఎత్తయితే దాన్ని ప్రజల ముంగిట్లోకి తీసుకువెళ్లాల్సిన ఆవశ్యకతను వివరించారు. విజయకుమారి, డి యంహెచ్‌వో మాలతి, డిఆర్‌డివో విద్యాచందన, డియల్‌పివో పుల్లారావు, ఆర్‌డబ్ల్యూయస్ ఇఇ పుష్పలత, తాహశీల్దార్ లూథర్‌ఫ్రాన్సిస్, ఎంపివో శ్రీనివాసరెడ్డి, ఎడిఎ శ్రీనివాసరావు, సిడిపివో కవిత, ఎపివో పద్మ య్యనాయుడు, ఎఇలు ఆదిత్యరాజు, చిరంజీవి, శ్రీనివాస్, సర్పంచ్ గొర్రె కృష్ణవేణిశ్రీనివాసరావు, ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి గుత్తా రవి, మాజీ ఎంఎల్‌సి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డా తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ముగ్గురు దివ్యాంగులకు డిస్ట్రిక్ట్ ఎన్నారై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నారై వాసవి(ఎ న్నారై-విఏ) వారి చేతుల మీదుగా ముగ్గురికి వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నారై వాసవి క్లబ్ ఆఫ్ అమెరికా వారు ఖమ్మంలో ఎన్నారై- విఏ వారు రోటరీ క్లబ్‌లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, అందులో భాగంగా డిఎన్ఎఫ్ కార్యాలయం సందర్శిం చారు. ఎన్నారై ఫౌం డేషన్ చేస్తున్న వివిధ కార్యక్రమాలను అందు లోనూ అమెరికాలో తమ సహచర మిత్రులైన ఎన్నారై ఫౌండేషన్ వారు చేస్తున్న కార్యక్ర మాలను అభినందిస్తూ వారు చేస్తున్న కార్యక్ర మాలను కొనియాడారు. కార్యక్ర మంలో ఎన్నా రై-విఏ సభ్యులతో పాటు ఎన్నారై ఫౌండేషన్ సభ్యులు బయ్యన బాబు రావు, బబ్బో నాల రామకృష్ణ, బండి నాగేశ్వ రరా వు, పసు మర్తి రంగారావు, వేములపల్లి రాంబాబు పాల్గొన్నారు.



# నర్సంపేటలో ఏటీఎం చోరీకి యత్నం

-నిందితున్ని అరెస్టు చేసిన పోలీసులు

-స్థానిక పోలీసులను అభినందించిన డీసీపీ



**నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త**

నర్సంపేటలో పలు ఏటీఎంలలో డబ్బుల కోసం చోరీకి యత్నించి వాటిని ధ్వంసం చేసిన నిందితున్ని స్థానిక పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ విలేకరులకు వివరాలు వెల్లడించారు. పట్టణానికి చెందిన మేడిద వంశీ అనే ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థి జల్సాలకు అలవాటు పడి అధిక డబ్బుల కోసం ఈ ప్రయత్నం చేసినట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం ఒక ఏటీఎంలో చోరికి యత్నించగా డబ్బులు రాకపోవడంతో రాళ్లతో ధ్వంసం చేశాడు. ఇలా ఒకదాని తర్వాత ఒకటి ఐదు ఏటీఎంలను ధ్వంసం చేశాడు. ఇట్టి విషయం తెలుసుకున్న ఆ పోలీస్ సిబ్బంది వెనువెంటనే స్పందించి నగదు చోరి జరగకుండా నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రాళ్లతో దాడి ధ్వంసం చేయడం వల్ల రూ.4.5లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. ఇట్టికేసును చేదించడంలో చొరవ చూపిన కానిస్టేబుల్ అక్బర్‌పాషా, శ్రీధర్, రమేష్‌లతో స్థానిక సీఐ రవికుమార్, ఎస్ఐ శీలం రవిలను అభినందిస్తూ సీపీ పంపిన ప్రోత్సహకాలను అందజేశారు. ఈ సమావేశంలో స్థానిక ఏసిపి తిరుమల్ పాల్గొన్నారు. లాంటి నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# సైంటిస్టుగా పేద గిరిజన యువకుడు



**చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త**

మారుమూల గిరిజనతండాలోని ఓ యువకుడు జాతీయ స్థాయిలో సైంటిస్టుగా ఎంపికై ఆదర్శంగా నిలిచిన సంఘటన మండలంలోని పత్తినాయక్‌తండా గ్రామంలో నెలకొంది. తండాకు చెందిన జాటోతు నిర్మళ నర్సింగ్ దంపతుల కుమారుడు జాటోతు నరేష్, ప్రాథమిక విద్యాభ్యాసం అమీనాబాద్‌లో కొనసాగించాడని స్థానికులు తెలిపారు. అలాగే స్థానిక ప్రభుత్వ మోడల్‌పాఠశాల, కళాశాలలో విద్యాభ్యాసం పూర్తి చేశాడన్నారు. అనంతరం ఉన్నత చదువులు చదివి లక్ష్యంపైనే దృష్టిపెట్టాడన్నారు. ఇటీవల విడుదలైన కేంద్ర ప్రభుత్వ యూపిఎస్సీ పరీక్షల్లో సత్తాచాటాడన్నారు. ఏకంగా జియాలజి సైంటిస్టుగా ఉద్యోగం సాధించాడన్నారు.

**మరో యువకుడు వైద్య విద్యార్థిగా..**

కాగా ఇదే తండాకు చెందిన మరోవిద్యార్థి జాటోతు అనిల్ అనే యువకుడు వైద్య విద్యార్థిగా ఎదిగాడన్నారు. జాటోతు విజయ, ఈర్యానాయక్‌దంపతుల కుమారుడు అనిల్ ప్రాథమిక విద్య ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగించాడన్నారు. అనంతరం ఉన్నత చదువులు చదివి వైద్య విద్యార్థిగా హైదరాబాద్‌లోని డాక్టర్ టిఆర్ఆర్ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించాడన్నారు.

**ఇరువురికి ఘనంగా సన్మానం..**

కాగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తండాలో సైంటిస్టు నరేష్, వైద్య విద్యార్థి అనిల్‌కుమార్‌లకు తండాలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జాటోతు స్వామినాయక్ ఆధ్వర్యంలో ఇరువురికి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వామినాయక్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో వైద్య విద్యార్థిగా ఒకరు, వైద్యుడిగా మరొక యువకుడు ఎంపిక కావడం ఎతో గర్వకారణమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతిభ వంతులైన వారిని ఎల్లప్పుడు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా వారిరువు మాట్లాడుతూ తల్లి దండ్రుల ప్రోత్సాహం మిత్రుల చేయూత తాము ఎప్పటికి మరిచిపోలేమన్నారు. భవిష్యత్‌లో తండా అభివృద్ధికి నిరుపేలకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. తమకు సన్మానం నిర్వహించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి



**నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త**

ఈ నెల 21న హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో రాష్ట్ర విభజన హామీల అమలు, కేంద్ర ప్రభుత్వ వివక్షతపై ప్రొఫేసర్ కోదండరామ్ నేతృత్వంలో నిర్వహించబోతున్న రాష్ట్రసదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తెలంగాణ జనసమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అన్నారు. మంగళవారం అందుకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో, గంటి రాంచందర్, బొనగాని రవీందర్, గంటి సంజీవ, సాయికుమార్, సాంబరాతి మల్లేషం, మహమ్మద్ సందాని, యాకుబ్, పాషా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గరీబ్‌నవాజ్ ఆర్మీ షరీఫ్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త**

ముస్లింల ఆరాధ్య దైవం హజ్రత్ ఖ్వాజా మొయినోద్దీన్ చిష్టి రహమతుల్లా అలైహై(గరీబ్ నవాజ్) కార్యక్రమాన్ని మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మసూద్‌బేగ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన గ్యార్మి కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్‌లు పాల్గొని అల్లాకు పుష్పాలు సమర్పించి ప్రార్థనలు చేశారు. అనంతరం మసూద్ బేక్ ఏర్పాటు చేసిన అదిధ్యాన్ని స్వీకరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యో బ్‌ఖాన్, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించాన వైద్య సిబ్బంది



**చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త**

చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని సన్మానిం చారు. మకర సంక్రాంతిని పురస్క రించుకొని మండ లంలోని లింగగిరి గ్రామంలో శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి జాతర కొనసాగుతుంది. వైద్యాధికారిని డా.సరోజ ఆధ్వర్యంలో లింగగిరి జాతరలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సిబ్బంది పలువురిని పరీక్షించి మందులు పంపిణి చేశారు. ఇదే క్రమంలో జాతరకు వచ్చిన ఎమ్మెల్యే దొంతిని సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే సిబ్బంది ఏఎన్ఎం సుధారాణి, హెల్త్ అసిస్టెంట్లు మండల లింగమూర్తి, నామాని సురేందర్, సార్య, ఆశా కార్యకర్తలు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం సిబ్బంది జాతరలో వైద్య శిబిరాన్ని ఎదావిధిగా కొనసాగించారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మల్లంపల్లి విద్యార్థులు ఎంపిక



**దుగ్గొండి, జనవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని మల్లంపల్లి, ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు జే.కావ్యశ్రీ, ఎస్.దీపిక, జే.జ్ఞానేశ్వర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ అన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా పీఈటీ వీరగోని స్వప్న మాట్లాడుతూ డిసెంబర్ 14న కాకతీయ యూనివర్సిటీలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14 సంవత్సరాల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కబరిచారన్నారు. ఈ నెల 16, 17, 18వ తేదీల్లో అమ్మూర్‌లో జరుగు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్క రమేష్, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్వ సుజాతను సన్మానించిన రఘునాధపురం మహిళా ఆర్యవైశ్యులు



**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రఘునాధపురం మహిళా ఆర్యవైశ్యులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాతను ఘనంగా సన్మానించారు. యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సన్మాన కార్యక్రమానికి కల్వ సుజాత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాధపురం మహిళా ఆర్యవైశ్యులు చేనేత శాలువా పూలదండ చీరతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల మహిళా అధ్యక్షురాలు బిజ్జాల రమ్య, బిజ్జాల భవాని రమేష్, ఉప్పల సంధ్యారాణి, బిజ్జాల లలిత, బిజ్జాల సంతోషి, ములుగు సోమలింం, నంగునూరు కృష్ణమూర్తి తదితరులున్నారు. రాజాపేట మండలం నుండి నియోజకవర్గస్థాయిలో అధిక సంఖ్యలో 70 మందికిపైగా ఆర్యవైశ్యులు పాల్గొనడం పట్ల నిర్వహకులు ప్రత్యేకంగా అభినందించారు. రాజాపేట మండలం రఘునాధపురం గ్రామం నుండి ఆర్యవైశ్య మహిళలందరూ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సమావేశ నిర్వాహకులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కల్వ సుజాతలు సంతోషం వ్యక్తం చేశారు. ఐక్యతకు మారుపేరుగా ప్రశంసించారు.ధనుర్మాసంలో వేకువ జామున గోదాదేవి వచనాలతో సంకీర్తనలు చేస్తూ సంక్రాంతి వరకు ముగింపు చేసిన హరిదాసు రేపాక మురళి కూతురు భాగ్యలక్ష్మికి గ్రామస్తులు తోచిన విధంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా పలువురు భాగ్యలక్ష్మి ఆహ్వానిస్తూ తోచిన విధంగా చీర, నగదు, బియ్యంను అందజేసి శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందారు. మార్గశిర మాసంలో గ్రామంలో హరిదాసు సంకీర్తనలతో భాగ్యలక్ష్మి తన తల్లితో కలిసి చేపట్టడం పట్ల గ్రామానికి ప్రజలకు ఎంతో సంతోషం మేలు కలుగుతుందని పలువురు తెలిపారు. తీవ్రమైన చలిలో భాగ్యలక్ష్మి సంకీర్తనలతో గ్రామంలో తిరగడం గొప్ప విషయమని అభినందించారు. ఈ సందర్భంగా సట్టు తిరుమలేశ, కూతురు వసుంధర, అల్లుడు శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, భాగ్యలక్ష్మి ఆమె తల్లికి దక్షిణ అందించి ఆశీర్వాదం పొందారు.

# బిఆర్ఎస్ ఓటమితో ప్రజాప్రతినిధుల్లో తగ్గిన జోష్..

**-అభివృద్ధి పనులపై అనుమానాలెన్నో..!?**

**-కాంగ్రెస్ వైపు ప్రజాప్రతినిధుల చూపు..?**

**-ససేమీరా అంటున్న కాంగ్రెస్ నాయకులు**

**చిట్యాల, జనవరి 16, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటమితో మండలంలోని ప్రజాప్రతినిధుల్లో జోష్ పూర్తిగా తగ్గింది. గత పదేళ్లుగా జిల్లా వ్యాప్తంగా జోష్ కొనసాగించిన పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఒక్కసారిగా గ్రామాలకు పరిమితమై చతికిల పడినట్లు తెలుస్తోంది. అయితే పదవీకాలం ముగిసిన అనంతరం రాజకీయ భవితవ్యం ఏంటని మిమాంసలో పడ్డారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై అనుమానాలతో ప్రజాప్రతినిధులు కొట్టుమిటాటుడుతున్నారు. ఎన్నికలకు ముందు శంకుస్థాపన జరిగిన పనులు పూర్తిగా రద్దుకావడంతో నిరాశకులోనై తమ పదవి కాలంతోపాటు, రాజకీయ భవిష్యత్తుపై అంతర్ మధనంతో తమకు తామే ప్రశ్నల వర్షం కురిపించుకుంటున్నారు. అయితే పార్లమెంటు ఎన్నికల వరకు వేచి చూసిన అనంతరం వారి భవిష్యత్తు రాజకీయాలకు దారులు వేసుకునే అవకాశం కల్పించుకోనున్నట్లు తెలుస్తోంది. 2024ఏడాది పూర్తిగా ఎన్నికల సంవత్సరంగా ఉండబోతున్నట్లు భావించుకుని రాజకీయ భవిష్యత్తుపై టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సామూహికంగా చర్చల అనంతరం పార్టీలు మారే అవకాశం ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. కొంతమంది ప్రజాప్రతినిధులు గోప్యంగా వెళ్లి కలుస్తున్నట్లు సమాచారం. అయితే బయటకు మాత్రం మర్యాదపూర్వకంగా కలిసినట్లుగా చెబుతుండడం విశేషం. బిఆర్ఎస్ పార్టీ నాయకులను, ప్రజాప్రతినిధులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకునే ప్రసక్తేలేదని కాంగ్రెస్ నాయకులు చెప్పకనే చెబుతున్నారు. అధికారంలేని సమయంలో పార్టీ జెండాలు పట్టుకుని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ నిరసించిపోయినా కాంగ్రెస్ నాయకులకు పార్టీ గెలుపు కొండంత అండనిచ్చింది. పదవుల కోసం, పార్టీలు మారి కాంగ్రెస్ కార్యకర్తలకు వచ్చే అవకాశాలను దక్కించుకోవాలని చూస్తే ఒప్పుకునేది లేదని ఇప్పటికే వాట్సప్ గ్రూపుల్లో పోస్టులు పంపడం జరుగుతోంది, ఇప్పట్లో పంచాయతీ ఎన్నికలు లేవని ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదన్న విషయాన్ని తెలుసుకున్న ప్రజాప్రతినిధులు దూకుడుగా ప్రవర్తించకుండా స్తబ్ధంగా ఉండిపోయారు. పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ కేవలం శుభ కార్యకలాపాలకు వెళ్తూ కాలం గడుపుతున్నారు. మండలకేంద్రం వైపు చూడకుంగా , కార్యాలయాలకు దూరంగా ఉంటూ సొంత పనులు అధిక సమయాన్ని వెచ్చిస్తూ సమయాన్ని గడుపుతున్నారు. అయితే గతంలో పూర్తిచేసిన పనులకు బిల్లులు చెల్లించాలని అధికారులకు ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా కొంతమంది ప్రజాప్రతినిధులు పార్టీలు మారకుండా బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని చెప్పడం విశేషం. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలైతే కాంగ్రెస్ పార్టీలోకి భారీ వలసలు తప్పవని మండల ప్రజలు భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఏపార్టీకి సపోర్ట్ చేయకుండా ఉన్నా 'గోపి'లు ఫలితాలు తేలాక తాము కాంగ్రెస్ పార్టీకే సపోర్ట్ చేసి ఓట్లు వేసినట్లుగా బాహటంగా చెప్పడం విస్మయానినిఇ గురిచేస్తోంది. రానున్న రోఉల్లో రాజకీయ పార్టీ వ్యవహారం రోజుకోమలుపు తిరుగుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాటారం వార్త



## ఘనంగా మాయవతి 68వ జయంతి వేడుకలు



**కాటారం, జనవరి 16, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి 68వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్, మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబులు మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌కు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఉక్కు మహిళ మాయవతి అని, అదేవిధంగా ముఖ్యమంత్రి ఉన్న సమయంలో పేదవారికి భూపంపిణీ చేయడంతో పాటు, మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించారు. అర్హులైన పేద అభ్యర్థులకు చాలమందికి ఐఏఎస్, ఐపిఎస్ చదువులకు అవకాశాలు, సహయ సాకారాలు కల్పించిన ఘనత వారికే చెందుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను అసెంబ్లీ, పార్లమెంట్‌కు పంపిన ఘనత మాయవతిదని అన్నారు. ఈకార్యక్రమంలో కాటారం మండల ప్రధాన కార్యదర్శి యండి మౌలానా, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ



**చిట్యాల, జనవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్సీ సిరికొండ మధు సూదనాచారి పరామర్శించారు. మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన శ్రీపతి స్వాతి, కత్తొపేట గ్రామానికి చెందిన రావుల రాము మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే చల్లగరిగ గ్రామానికి చెందిన కోడపాక రమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతన్ని పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు చింతల రమేష్, దొడ్డే శంకర్, జాలిగాపు క్రిష్టయ్య, రాయిని శ్రీకాంత్, జన్నే యుగంధర్, తిరణహరి బుజ్జన్న తదితరులు ఉన్నారు.

## మావోయిస్టు నేత విజేందర్ కూతురికి మిత్రుల ఆర్థిక సహాయం



**చిట్యాల, జనవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన దివంగత మావోయిస్టు నేత రౌతు విజేందర్ కుమార్తె రమ్మకు అతని స్నేహితులు ఆర్థిక సాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. విజేందర్ మహరాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో మావోయిస్టు కమాండర్‌గా పనిచేస్తూ ఆరు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన విషయం తెలిసిందే. విజేందర్ కుమార్తె రమ్య నానమ్మ వద్ద ఉంటూ జీవన సాగిస్తుంది. రమ్మకు ఆర్థిక భరోసా కల్పించేందుకు 1994-95బ్యాచ్‌కి చెందిన అతని స్నేహితులు రూ.30వేల నగదును అందజేశారు. ఈకార్యక్రమంలో పేరువాల రాజేందర్, దూబాసి రమేష్, బైరిశెట్టి రమేష్, షణ్ముఖ చారి, సుధాకర్ రావు, జంపయ్య, తిరుపతి, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

గణపురం,



**జనవరి 16, ప్రభాతవార్త**

కొత్తపల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగవల్లి కార్యక్రమంలో అందరినీ ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. జైజవాన్, జైకిసాన్ నినాదంతో ముగ్గుల రూపంలో తమ ప్రతిభను ఆవిష్కరించారు. ప్రతి సంక్రాంతికి వినూతన్నంగా ముగ్గులు వేసే పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈకార్యక్రమంలో బొమ్మర స్వాతి, ఉమ్మల అనూష, భాశబోయిన సిరిచందన, అఫ్రిన్, మేకల అక్షర, మార్త శ్రీనిత, యూత్ నాయకులు కందగట్ల శ్రీనివాస్, విష్ణువర్ధన్మామిండ్ల దేవేందర్, ఆఫ్రాజ్, బండి సూర్య, బొమ్మెర రాజుకుమార్, ఉమ్మల అబ్బు, మార్త శ్రీనాథ్ పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఓఎస్‌డి అశోక్ కుమార్ దంపతుల పూజలు



**గణపురం, జనవరి 16, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మంగళవారం భూపాలపల్లి ఓఎస్‌డి అశోక్ కుమార్, ప్రియా శుక్ల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారిని సాధరంగా ఆహ్వానించి స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అశోక్ కుమార్ ప్రియ శుక్ల దంపతులకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఎంపి టికెట్ ఇప్పించాలని మంత్రి శ్రీధర్‌బాబకు వినతి

**కాటారం, జనవరి 16, ప్రభాతవార్త**



పెద్దపల్లి పార్లమెంట్ టికెట్‌ను కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పించాలని కాటారం మండలంలోని జాదరావుపేట(గూడురు) గ్రామానికి చెందిన బాడిశగండు అరుణ్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు విన్నవించినట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. 2007నుండి ప్రత్యేక తెలంగాణ కొరకు ఉద్యమంలో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్ర ఏర్పాటులో తనవంతు సాకారం చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని 7నియోజకవర్గాల్లో నేతకాని సామాజిక వర్గం ఎక్కువగా ఉందని, కావున అట్టి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ఎంపి టికెట్‌ను ఇప్పించాలని మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు.

## స్మారకంగా క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

**మహముత్తారం, జనవరి 16, ప్రభాతవార్త**

మహముత్తారం మండలకేంద్రానికి చెందిన కాల్వ చంద్రతేజ ఫ్యాషన్ డిజైనర్ తన స్నేహితుడైన లింగమల్ల మహేష్ స్మారకంగా మహముత్తారం గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారులకు కబడ్డీ జెర్సీలు అందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారులు పక్కల రాజబాపు, గొరిగె కిరణ్ కుమార్, లింగమల్ల మల్లేష్, కార్తీక్, పుట్టల వెంకట రాజం తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ అభివృద్ధిపై బండి సంజయ్ చర్చకు సిద్ధమా

**-సానుభూతితో గెలిచిన బండికి రాబోయే రోజుల్లో ఓటమి తప్పదు**

**రేవంత్‌రెడ్డిని ప్రశ్నించే దమ్ము బండి సంజయ్‌కి లేదు**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు**



మానకొండూర్, ప్రభాతవార్త :
కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ ఐదేళ్ల పాలనలో కరీంనగర్‌కు చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు సవాల్ విసిరారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలో ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టేందుకు కేసీఆర్ కుట్ర పన్నుతున్నారని ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. ప్రభుత్వాలు కూలగొట్టే నీచ చరిత్ర బీజేపీదే అన్నారు. బీజేపీ ఓటమి చెందిన చోట మహారాష్ట్ర, గోవా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ప్రజాస్వామ్యాన్ని అపవాసం చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీ బండి సంజయ్‌కి దమ్ము ధైర్యం ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించాలన్నారు. ఇటీవల ఎన్నికల్లో బండి సంజయ్‌ని ప్రజలు ఓడించిన బుద్ధి రాలేదన్నారు. కేంద్రంలో 10ఏళ్ల బీజేపీ పాలనలో ఉన్నప్పటికీ ఐదేళ్లపాటు ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్, మరో ఐదేళ్లపాటు బండి సంజయ్ ఎంపీగా కొనసాగినప్పటికీ కరీంనగర్ అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. గతంలో బండి సంజయ్ సానుభూతితో గెలిచారని రాబోయేరోజుల్లో వినోద్‌కుమార్‌పై బండి సంజయ్ ఓటమి తప్పదని ధీమా వ్యక్తం చేశారు. వినోద్‌కుమార్ కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తీగల వంతెన, కరీంనగర్ స్మార్ట్ సిటీ, మానకొండూర్ నియోజకవర్గం సీడ్స్ ప్లాంట్ నిర్మాణం, అన్నారం వైపుగా రైల్వే మార్గం, శంకపట్నంలో కలువల ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం మరి ఎంతో చేశారని తెలిపారు. కరీంనగర్‌కు బండి సంజయ్ ఏమి చేయలేదని ఆపార్టీ కార్యకర్తలే చెబుతున్నారు. కుల, మతాల పేరుతో బండి సంజయ్ నీచ రాజకీయాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. అయోధ్యలో శ్రీరాముడి మందిరానికి ఫౌండేషన్ వేసింది ఆనాడు ఎల్కే అద్వానీ, మురళి మనోహర్‌జోషి, భారతీదేవి, వాజ్పాయ్ వంటి గొప్ప నేతలని అలాంటి వారి ఫోటోలను ఫ్లెక్సీలలో వేయకుండా నరేంద్రమోదీ, బండి సంజయ్ ఫోటోలు వేసుకోవడం సిగ్గుచేటన్నారు. బోయిన్పల్లి వినోద్‌కుమార్ పేరు వింటేనే బండి సంజయ్‌కి రాబోయేరోజుల ఓటమి తప్పదని గుబులు పట్టుకుందన్నారు. సొంతపార్టీ నేతలే బండి సంజయ్‌కి ఎంపీగా టికెట్ ఇవ్వద్దని కోరుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నేతలపై విమర్శించే బ్రోకర్ రాజకీయాలను బండి సంజయ్ మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ మండల నేతలు పిట్టల మధు, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, దండబోయిన శేఖర్, పిండి సందీప్, రఘు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్ మల్లయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, జివిఆర్



మానకొండూర్, ప్రభాతవార్త :
మండల పరిధిలోని ఊటూరు ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ ఎర్ర మల్లయ్య తండ్రి ఓదెలు ఇటీవల మరణించగా, మంగళవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పరామర్శించి సానుభూతి తెలిపారు. పచ్చునూర్ గ్రామంలో పాక అశోక్ టీఆర్ఎస్ కార్యకర్త, నర్మెట వీరమ్మ ఇటీవల మృతిచెందగా ఆయా మృతుల కుటుంబాలను రసమయి బాలకిషన్, జివిఆర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్, ఉపసర్పంచ్ దాసరి వేణుగోపాల్, పార్నంది కిషన్, రాజేందర్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్, కలువల రవి, ప్రవీణ్, రత్నం, రాపాక రమణయ్య, రాపాక రంగస్వామి, వీర్ల తిరుపతి, కొంపెల్లి రవీందర్, రాపాక మధు, కొమ్మగల్ల శ్రీను, అమ్ముల స్వామి, ఎర్ర శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా అంబాల ప్రభు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన కాశిపాక అశోక్ అనే యువకుడు కిడ్నీవ్యాధితో బాధపడుతూ సోమవారం మృతిచెందాడు. టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్(ప్రభు)మృతుడి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. చిన్నవయస్సులో అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేక అశోక్ మృతిచెందడం బాధకరమని తెలిపారు. మృతిచెందిన అశోక్‌కు ఇద్దరు కుమారులు చదువులు, బాగోగులను అంత మేము చూసుకుంటామని టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ మృతుడి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఇంచార్జి దార మధు, టీజీపీఏ రాష్ట్ర సెక్యూరిటీ ఫోర్స్ కన్వీనర్ డిఎస్ నందం, అనిల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చెప్యాల రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :
కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన రెడ్డి సంఘం అధ్యక్షులుగా గుజ్జుల సునీల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గంటుకు మధుకర్‌రెడ్డి, నోముల ప్రభాకర్‌రెడ్డి,మానేరు సంజీవరెడ్డి,ప్రధాన కార్యదర్శి మండల గోపాల్‌రెడ్డి,కోశాధికారిగా వి.మల్లారెడ్డి,కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి ఊట్కూరి మల్లారెడ్డి,సంఘ ప్రతినిధులు, దేవేందర్‌రెడ్డి, మల్లారెడ్డి,రామ్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,రవికాంత్‌రెడ్డి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పిఏసిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. పిఏసిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వొజ్జ రవీందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్..

జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను మంగళవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులతో మాట్లాడి దిశా నిర్దేశం చేశారు. అనంతరం నూతనంగా గృహాలు నిర్మిస్తున్న గృహ యజమానులు పట్టణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారి గృహ నిర్మాణ కోసం తెచ్చుకున్న సామాగ్రి రోడ్డుపై వెళ్తున్న ప్రజలకు ఇబ్బంది కలగకుండా గృహ యజమానులు చూసుకోవాలని సూచించారు.



## పోతిరెడ్డిపల్లిలో రాములోరి అక్షింతల ఊరేగింపు, వితరణ..

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి సంక్రాంతి పండుగ రోజు అయోధ్య రాముని అక్షింతలు రావడంతో ఆ గ్రామంలోని రామాలయంలో భద్రపరిచి మంగళవారం గ్రామంలోని రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అనూష సతీష్ గౌడ్ తో పాటు నాయకులంతా పార్టీకతీతంగా పాల్గొని రామాలయంలో పూజారి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో డిజె సౌండ్స్‌తో ఊరేగింపుగా బయలుదేరి వాడవాడలా తిరుగుతూ అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేణుక ఐలయ్య, రమేష్, చేపూరి రాజు, అఖిల్, ఆకాష్, ప్రశాంత్, వెంకటేష్, శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకుల నివాళి

మోత్కూర్ ప్రభాతవార్త:
మోత్కూర్ మండలంలోని పనకబండ గ్రామంలో ఒర్సు రాములు అనారోగ్యంతో మరణించారు. వారి యొక్క పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, బత్తిని హనుమంతు, పైళ్ల బుచ్చయ్య, ముక్కాముల అంజయ్య, పొన్నెబోయిన మచ్చగిరి, బోటిక ధనంజయ్, లోతుకుంట నాగార్జున, బత్తిని మురళి, వద్దేపల్లి యాదగిరి, బుశిపాకసైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యను సన్మానించిన రాజాపేట మండల ఆర్యవైశ్యులు

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండల ఆర్యవైశ్యులు మంగళవారం ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి, ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం కోశాధికారి కల్వ సుజాతలను ఘనంగా సన్మానించారు. యాదగిరిగుట్టలో ఆలేరు నియోజకవర్గస్థాయి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీర్ల ఐలయ్య అభినందన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రాజాపేట మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు ఉపేందర్, పెద్ది బుచ్చిలింగం, పెద్ది బుచ్చయ్య, ఉప్పల రమేష్, ఉప్పల సిద్ధి లింగం, గంగిశెట్టి శివశంకర్, మార్త వెంకటేశం, నంగునూరు రాజేశ్వర్, బెజ్జాల రమ్య ఈశ్వర్, బెజగం రాజేశ్వర్, పెద్ది సంతోష్, బెజగం చంద్రశేఖర్, ఉప్పల సిద్ధి లింగం, బిజ్జాల విశ్వనాధం, బిజ్జాల రమేష్, చెట్లపల్లి శ్రీధర్, బిజ్జాల భవాని రమేష్, ఉప్పల సంధ్యారాణి, బిజ్జాల లలిత, బెజ్జాల సంతోషి, ములుగు సోమలింగం,



నంగునూరు కృష్ణమూర్తి తదితరులున్నారు. రాజాపేట మండలం నుండి నియోజకవర్గస్థాయిలో అధిక సంఖ్యలో 70 మందికిపైగా ఆర్యవైశ్యులు పాల్గొనడం పట్ల నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఆర్యవైశ్య సంఘం ఘన సన్మానం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అభినందన ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా వాసవి కన్యాక పరమేశ్వరి అమ్మవారు చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం శివాలయం అర్చకుడిచే ప్రత్యేక ఆశీర్వచనం ఆర్యవైశ్య సంఘం సభ్యులు అందజేశారు. ఆ తర్వాత ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీర్ల ఐలయ్యని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార



ప్రతినిధి కాల్వ సుజాత, ఎంపీపీ చీర శ్రీశైలం, ఆత్మకూరు జడ్పీటీసీ నరేందర్ గుప్తా, మున్సిపల్ కౌన్సిలర్ ముక్యర్ల మల్లేష్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంధారపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయ చైర్మన్‌గా బండ యాదగిరి

**మోత్కూర్ ప్రభాతవార్త:**
మండలంఒలని పాలడుగు గ్రామంలో నెలకొన్న శ్రీ రామాలయ గుడికి నూతన కార్యవర్గాన్ని మంగవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బండ యాదగిరి మాట్లాడుతూ.. మా గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆధ్యాత్మికంగా భక్తి శ్రద్ధలతో గొప్పగా వేడుకలు జరుపుకోవడం ఇక్కడి ఆనవాయితీ, ప్రతి యేటా బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కావున నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ గౌరవ బాధ్యతలను పాటిస్తూ, ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ యొక్క నూతన కమిటీలో భాగంగా గౌరవ అధ్యక్షులుగా మర్రిపెల్లి యాదయ్య, ఉపాధ్యక్షులుగా కొంపెల్లి గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా పబ్బు హన్మయ్య, సహాయ కార్యదర్శిగా ఆళ్ళ సోమప్ప, కోశాధికారిగా గూదె మధుతో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు అంతటి నర్సయ్య, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, రిటైర్డ్ విద్యాధికారి



బద్ధం యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ ముక్కంల వీరయ్య, యాస నర్సిరెడ్డి, అంతటి వెంకటయ్య, కొసన ఉప్పలయ్య, వల్లపు సైదులు, బొడిగే మచ్చగిరి, శ్రీకాంత్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ, ఒకరు మృతి

**ఆలేరు, ప్రభాతవార్త:**
ఆలేరు మండల కేంద్రం గోలనుకొండ గ్రామం కుమ్మరి కుంట మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఒకటి ఒకటి ఢీకొట్టడంతో ఒకరు మృతి చెంది మరొకరికి తీవ్ర సంఘటన చోటుచేసుకుంది. ఆలేరు సబ్ఇన్స్పెక్టర్(ఎస్ఐ) వెంకట శ్రీను తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన సీస మహేష్(30) సోమవారం మధ్యాహ్నం సమయంలో తన అత్తవారి ఇల్లు అయినటువంటి గొలనుకొండ గ్రామానికి పండుగకు వచ్చి వెళ్తున్న తరుణంలో గ్రామ సమీపంలో



ఉన్నటువంటి కుమ్మరి కుంట మలుపు వద్ద జనగాం జిల్లా కుందారం గ్రామానికి చెందిన ఎల్లల నరేష్ యువకుడు పల్సర్ బండి అతివేగంతో వచ్చి మహేష్ ఫ్యాషన్ ప్రో బండిని ఢీకొట్టడంతో మహేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో దగ్గరలో ఉన్న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లామని చెప్పగా మార్గం మధ్యలో మహేష్ మృతి చెందాడు. మృతుడికి ఇద్దరమ్మాయిలు, ఒక కుమారుడు. ఇట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

# ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



సంక్రాంతి సంబురాలను మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించుకొన్నారు. ముందుగా గ్రామంలో భోగి మంటలు వేశారు. అలాగే మహిళలు ఇండ్ల ఎదుట ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టారు. ఆయా గ్రామాల్లో యువత ఆధ్వర్యంలో ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

# ములుగు వార్త

## లక్ష్మీదేవిపేటలో సంక్రాంతి ముగ్గులు

### ముగ్గులు వేయడంలో పోటీపడిన బాలికలు

**వెంకటాపూర్, జనవరి 16, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని సోమవారం ఇండ్ల వాకిట్లో ఆకర్షణీయంగా వివిధ రకాల ముగ్గులు వేశారు. ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే సంక్రాంతి పండుగతో గ్రామంలో ముగ్గులు వేసి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. గ్రామంలో మేయిన్ రోడ్‌లో ఉండే ప్రముఖ వ్యాపారి రేపాల సత్యనారాయణ ఇంటి వాకిట్లో తమ ఇద్దరు కుమార్తెలు రేపాల అక్షయ, రేపాల వర్షిణి లు ఎంతో ఆకర్షణీయంగా వేసిన ముగ్గులు పలువురిని ఆకర్షించాయి. ఇదిలా ఉంటే వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు సంక్రాంతి పండును తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో ఘనంగా జరుపుకున్నారు.

## అబ్బాపూర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### మహిళలకు బహుమతులు అందించిన సర్పంచ్



**ములుగు, జనవరి 16, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో సర్పంచ్ గండి కల్పన కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కట్కోజుల ఉషారాణి, రెండవ బహుమతి సుంకరి కళ్యాణి, మూడో బహుమతి జంగపల్లి స్రవంతి, ప్రత్యేక బహుమతి బోళ్ల సరితలు గెలుపొందగా వారికి బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గండి కుమార్, ఆకుతోట చంద్రమౌళి, మాజీ సర్పంచ్‌లు కైరి మొగిలి, తప్పెట్ల మొగిలి, సింగిల్ విండో డైరెక్టర్ సూరం రమేష్, ప్రభుత్వ ఉపాధ్యాయులు కందాల రామయ్య, కందాల శంకరయ్య, ఉయ్యాల రాజయ్య, శీలం రాజిరెడ్డి, కంచం కొమురయ్య, అన్న తిరుపతి, కంచం గట్టయ్య, చొప్పరి అయిలుమల్లు, బూస చెన్నమల్లు, రేగుల కొమురయ్య, చొప్పరి విజేందర్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కొప్పుల మంజు, విఓఏ లు మానస, కవిత, లావణ్య, మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎం డ్రైవర్, ఆటో డ్రైవర్, మరో వ్యక్తిపై కేసు నమోదు

### వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు

**వెంకటాపూర్,జనవరి 16, ప్రభాతవార్త :**
నల్లగుంటలో వడ్ల దొంగతనం కేసు విషయంలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు. రైతు ఫిర్యాదు మేరకు డిసిఎం డ్రైవర్ చంద్రగిరి రఘువరన్, అటో డ్రైవర్ ఇటికాల కుమార్, అతని బావమరిది సదయ్యలపై కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఎంపిపి, వైస్ ఎంపిపిలపై అవిశ్వాసం ఆగినట్లేనా..?

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలం ఎంపిపి, వైస్ ఎంపిపిలపై పెట్టిన అవిశ్వాసం ఆగినట్లేనా అంటే అవునని చర్చ జరుగుతుంది. వివరాల్లోకి వెళితే గత సంవత్సరం డిసెంబర్ 21న స్థానిక ఎంపిటిసిలు, ఎంపిపి, వైస్ ఎంపిపిలపై అవిశ్వాస తీర్మానాన్ని ఆర్డీఓ కార్యాలయంలో అందజేశారు. 9మంది ఎంపిటిసిలతో కలిసి క్యాంప్ రాజకీయాలు చేశారు. అందులో భాగంగానే తెలంగాణా కాంగ్రెస్ భవన్‌లో కాంగ్రెస్ తీర్థం సైతం పుచ్చుకున్నారు. ఇదిలా ఉంటే అవిశ్వాసంపై మంగళవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాల్సి ఉంది కాగా ఎంపిపి, వైస్ ఎంపిపిలు కోర్టు ద్వారా స్టే తేవడంతో ఆగిపోయింది. అయితే వేములకుర్తి ఎంపిటిసి దేశెట్టి మమత రాజిరెడ్డి ఆధ్వర్యంలో 9 మంది ఎంపిటిసిలు గత నెలలో క్యాంప్ తరలివెళ్ళి ఎంపిపి జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డిపై అవిశ్వాస తీర్మానాన్ని అందజేశారు.



కాగా మంగళవారం అవిశ్వాసంపై సమావేశం నిర్వహించి ఉండగా ఎంపిపి జాజాల భీమేశ్వరి హైకోరు ట ద్వారా అవిశ్వాస తీర్మానం ఆగిపోయింది. హైకోర్టు ద్వారా వచ్చిన స్టే అర్డర్‌పై క్యాంప్‌కు తీసుకెళ్ళిన మమత రాజిరెడ్డిలు ఆర్డర్‌పై గడువు తొలగించాలని కోర్టుకి వెళ్ళినట్లు సమాచారం. కాగా ఇదిలా ఉంటే మండలంలో జరుగుతున్న రసవత్తర రాజకీయాలకు ఎప్పుడు తెర పడుతుందా అని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంబంధం లేని వ్యక్తులు ప్లెక్సీలతో హడావిడి చేస్తున్నారు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని కొనరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొందరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పేరిట వారి ఫోటోలు పెట్టుకుని ప్లెక్సీలు ఏర్పాటు చేసి హడావిడి చేస్తున్నారాని...వారితో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కిషన్‌గౌడ్, మరికొంత మంది అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతుగా పనిచేసి...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి రాగానే...కాంగ్రెస్‌పార్టీలో ఉన్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సమావేశంలో సురకంటి నారాయణరెడ్డి, మారు గంగారెడ్డి, సాయిరెడ్డి, పులికంటి స్వామి, జక్కని పరంధం, అనిరెడ్డి ఆనంద్, సతీష్, సంతోష్, సూర్య గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు సోమవారం జువ్వాడి బహుమతులను ప్రదానం చేశారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ క్రీడలు యువత మధ్య స్నేహ పూర్వసంబంధాలను పెంపొందిస్తున్నాయి. యువత క్రీడల్లో రాణించాలని క్రీడలో బంగారు భవిష్యత్ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేంధర్‌రెడ్డి, పిడుగు తిరుపతిరెడ్డి, ఇల్లెందుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీలు అందజేత



మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలోని క్రీడాకారులకు గ్రామానికి చెందిన యువకులు కల్వకోట సతీష్ ఆదివారం గ్రామ పంచాయితీ ఆవరణలో 20 జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుదేళ్ళ నర్సయ్య మాటాల్డఉతూ యువత క్రీడా రంగాల్లో రాణించాలని క్రీడలతో యువత ఉన్నత స్థాయికి ఎదగాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదిగితే గురువులకు ఆనందం

### పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో సురభిశాన్వేంట్ అధినేత సిహెచ్ వీరేశం



గంగాధర,ప్రభాతవార్త.

చిన్ననాటి నుండి ఒకే పాఠశాలలో చదివి అంచలంచెలుగా ఎదిగి ఉన్నత చదువుల్లో రాణించి మంచి ఉద్యోగ,వ్యాపారాలలో స్థిరపడితే ఆత్యధిక ఆనందం పొందే వ్యక్తి గురువు మాత్రమేనని సురభిశాంతినికేతన్ ఆధినేత సిహచ్ వీరేశం అన్నారు.గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని సురభీశాంతినికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 2010 పదకొండు సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలోమాట్లాడారు. తమ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి ఆదే గుర్తింపుతో పాఠశాలలో కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.14 సంవత్సరాల అందరు కలిసి తమ అనుబూతులను పంచుకున్నారు. ఆనాటి గురువులతో పాటు విద్యార్థులు తమ జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.గురువులను సన్మానించారు.విద్యార్థులు ఆయా రంగాలలో స్థిరపడినట్లు తెలుపడంతో గురువులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీరనర్సయ్య,ఉపాధ్యాయులు నాగారపు రమేష్,ఆనందం,తోట శ్రీనివాస్,రాజేందర్‌లతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

- సర్పంచ్ గంగాధర్

చందుర్తి, ప్రభాతవార్త.

భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మోహినికుంట మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ రాపల్లి గంగాధర్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ మల్లికార్జున స్వామి ఆలయం ప్రహారీ గోడ నిర్మాణానికి మంగవారం భూమి పూజ చేశారు. వేములవాడకు చెందిన దర్ర మల్లేశం, గొల్లపల్లి గ్రామానికి చెందిన బొల్లు శ్రీనివాస్‌లు రూపాయల 50వేలతో ఆలయ ప్రహారీ గోడ నిర్మాణానికి విరాళాలు అందజేయగా, సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసారపు శ్రీనివాస్, ఆలయ చైర్మన్ నక్క గంగాధర్, నాయకులు ఇల్లంతకుంట గణేష్, చింతకుంట బాపయ్య, మేర్గు మల్లేశం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 10,11వ వార్డులలో భారత్ వికాసిత్ యాత్ర



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని 10,11వ వార్డులలో భారత్ వికాసిత్ యాత్ర మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్, పిఎం విశ్వకర్మ యోజన, ముద్రలోన్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఉజ్వల గ్యాస్ సిలిండర్, కిసాన్ నిధి తదితర పథకాలను ఆయా వార్డుల ప్రజలకు వివరించి వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, బిజెపి నాయకులు సుఖేందర్‌గౌడ్, బొడ్ల రమేష్, నవీన్, శివ, శేషు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో లారీ డ్రైవర్ల, క్లీనర్ల నిరసన



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లిలో జరుగుతున్న లారీల సమ్మెలో భాగంగా మంగళవారం లారీ డ్రైవర్లు, క్లీనర్లు లారీల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టం ద్వారా లారీలు నడిపే డ్రైవర్లు వారి కుటుంబాలు నడిరోడ్డు మీద పడే విధంగా ఉందని ఇట్టి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎండి సలీంఖాన్, షేర్ వేణు, ఎండి అజీష్, సోమిడి రవి, భాస్కర్, ఫిరోజ్‌ఖాన్, ఎండి రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటలో జోరుగా కొనసాగిన కోడి పందాలు

-పక్కా సమాచారంతో పోలీసుల దాడులు



మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలోని పెద్ద వాగు పక్కన మామిడి తోటలో కోడి పందాలు సాగుతున్నాయి. కోడిపుంజులు పందానికి కాలు దువ్వుతుంటే, పందెంరాయుళ్ళు వేలల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. పక్కా సమాచారం మేరకు మల్లాపూర్ ఎస్సై ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కోడి పందాలు నిర్వహించిన ఆరుగురిని పోలీసులు ఆరెస్ట్‌చేశారు. మరికొందరు పరారయ్యారు. వారి వద్ద నుండి రూ.8500నగదును, ఆరు పందెం కోడి పుంజులను, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కన్నుల పండుగగా మల్లన్న కళ్యాణం

### అలరించిన బోనాల వేడుక
### ఎల్లమ్మ తల్లికి పట్నాల మొక్కులు
### జాతరను సందర్శించిన ఎమ్మెల్యే
### ముగిసిన మచ్చర్ల మల్లన్న జాతర

గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త

సంక్రాంతి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని మచ్చర్ల అటవీ ప్రాంతంలో మూడు రోజుల పాటు నిర్వహించిన మల్లిఖార్జున స్వామి జాతర భక్తులకు కనువిందు చేసింది.



మచ్చర్లలోని యాదవ కుటుంబాల ఆధ్వ ర్యంలో ప్రతి సంవత్సరం జాతర నిర్వహణ ఆనవా యితీగా వస్తుండగా ఈ సంవత్సరం కూడా ఈనెల 13 నుండి జాతర ఉత్సవాలను ప్రారంభించారు. తొలుత ఈ నెల 14న గుట్ట మీద మల్లన్న గుడి వద్ద స్వామికి రుద్రాభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఆ తెల్లవారి 15న (సోమ వారం రోజు)న ఆలయ ప్రాంగణంలో మల్లి ఖార్జున స్వామి, కేతమ్మ, మేడలమ్మల కళ్యాణో త్సవాన్ని కన్నుల పండుగగా నిర్వ హించారు. కళ్యాణోత్సవం అనం తరం యాదవ కుటుంబాల వారు బోనాలు సమర్పించిన వేడుక అలరించింది. గుడి చుట్టు బోనాలతో ప్రద క్షిణలు చేసి వాటిని దేవతలకు సమ ర్పించారు. అదేరోజు రాత్రి గుట్ట మీది వేడుకలను ముగించుకొని గుట్ట కిందికి దిగి ఎల్లమ్మ తల్లి గుడి వద్ద పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అటవీ ప్రాంతంలో వనభోజనాలు చేసారు. దీంతో మూడు రోజుల పాటు నిర్వహించిన మల్లన్న జాతరకు ముగింపు పలికారు. ఈ వేడుకల్లో కమిటి అధ్యక్ష, కార్యదర్శులు కాడెబోయిన నర్సయ్య, ఆవుల రాములుతో పాటు కమిటి సభ్యులు గజ్జి వెంకటేష్, జక్కుల ఉప్పలయ్య, సింగరబోయిన ఐలయ్య, గజ్జి మల్లయ్య, గజ్జి చిన్న మల్లయ్య, గుండెబోయిన యాకన్న, గుండెబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



**జాతరను సందర్శించిన ఎమ్మెల్యే**

మండలంలోని మచ్చర్ల శివారు అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న మల్లి ఖార్జున స్వామి జాత రను మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ డిసిసి అధ్యక్షుడు భరత్ చందర్‌రెడ్డితో కలిసి మంగళవారం సాయంత్రం సంద ర్శించారు. ఈ సందర్భంగా



జాతర కమిటీ ప్రతి నిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే మొక్కు కున్నారు. జాతర కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మె ల్యేకు, డిసిసి అధ్యక్షుడికి మల్లి ఖార్జున స్వామి చిత్రపటాలను బహుకరించారు. వారి వెంట పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శోక సంద్రంలో హామతండా మృతులకు కన్నీటి వీడ్కోలు

గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త

పండుగ వేళ ఆ తండాలో విశాదం అలుము కుంది. తండాకు చెందిన ఒకే కుటుంబం నుండి నలు గురు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడగా తండా వాసులు కన్నీటి పర్యంత మయ్యారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి సోమవారం రాత్రి అంత్యక్రియలు నిర్వహించగా తండావాసులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఈనెల 14 రాత్రి మానుకోట మండలంలోని కంబాలపల్లి శివారులో జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మండలంలోని చిన్న ఎల్లాపురం శివారు హామతండాకు చెందిన ఇద్దరు చిన్నా రులతో సహా నలుగురు మృతి చెందిన విశాద సంఘ టన గురించి తెలిసిందే. కాగా సోమ వారం మహబూ బాబాద్ ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి



మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్ప గించారు. అదేరోజు సాయంత్రం మృత దేహాలను తండాకు తరలించి అంత్యక్రియలు నిర్వ హించారు. మండలం లోని చిన్నఎల్లాపురం శివారు హాము తండాకు చెందిన ఇస్లావత్ శ్రీను తన కుటుంబ సభ్యులతో కలిసి తన స్వంత ఆటోలో ఈనెల 13న నాగార్జునసాగర్ సమీ పంలోని బుడియాబాపు ఆలయానికి వెళ్లి దర్శనం చేసుకొని కొడుకు తలనీలాలు సమర్పించి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఈనెల 14 రాత్రి గూడూరు–మానుకోట జాతీయ రహదారిపై కంబాలపల్లి శివారులో వారు ప్రయాణిస్తున్న ఆటోను మానుకోటవైపు వెళుతున్న కారు ఢీకొట్టడంతో ఇస్లావత్ శ్రీను(35), అతని తల్లి పాప (60), కుమారుడు రిత్విక్ (4), కుమార్తె రిత్విక (3) అక్కడికక్కడే మృతి చెందారు. అదే ఆటోలో ప్రయా ణిస్తున్న మరో ఇద్దరు కూడా తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. పోస్టుమార్టం అనంతరం నలుగురి మృత దేహాలను సోమవారం రాత్రి హాము తండాకు తరలించి అంత్యక్రియలు నిర్వ హించారు. మంగళవారం రోజు కూడా పలు వురు ప్రముఖులు తండాకు వెళ్లి బంధువులను పరామర్శించి విచారం వ్యక్తం చేసారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది: ఎమ్మెల్యే దొంతి

### -ఆటలతో స్నేహభావం పెరుగుతోంది

దుగ్గొండి, జనవరి 16, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కేంద్ర మాజీ మంత్రి బలరామ్‌నాయక్ అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి గ్రామీణ క్రీడోత్సవాలు డివైఎఫ్ఐ నాచినపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందన్నారు. క్రీడలతో భవిష్యత్‌లో మంచి మార్గం చూపి స్తుందన్నారు. ఆటలతో స్నేహభావం పెరుగు తుందన్నారు. కబడ్డీ మొదటి బహుమతి 10వేలు, రెండో బహుమతి వెంకటాపురం 8వేలు, మూడో బహుమతి నాచినపల్లి 6వేలు, నాల్గో బహుమతి మేడపల్లి 4వేలు, వాలిబాల్‌లో గెలుపొందిన విజేతలు వీరే మొదటి బహుమతి బుచ్చిరెడ్డిపల్లి 6వేలు, రెండో బహుమతి మేడపల్లి 4వేలు, షటిల్‌లో ప్రథమ స్థానం వినయ్ నర్సంపేట రూ.4వేలు, రెండో స్థానం శశాంత్ నర్సంపేట 2వేలు



అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ ఎండి అజీజ్‌ఖాన్, వరంగల్ జిల్లా కమిడ్డీ అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్లాఖాన్, హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల సారంగపాణి, వరంగల్ జిల్లా కబడ్డీ ఉపాధ్యక్షులు రాంరెడ్డి, జాయింగ్ సెక్రటరి కక్కెర్ల మల్లికార్జున్, చిన్న లక్ష్మణ్, ఎల్లన్న, నాచినపల్లి సీతారామచంద్రస్వామి కమిటీ అధ్యక్షులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, పుచ్చకాయల భాస్కర్‌రెడ్డి, పొన్నం రాజు, బోల్ల ప్రశాంత్, పుచ్చకాయల మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఇంగె భాస్కర్ విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంగళవారం తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి రావుతో కలిసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్, సమితి రాష్ట్ర నాయ కులు మర్యాదపూర్వకంగా కలిసినట్లు వారు తెలిపారు. రైతులకు రుణాలు, పంటలపై నష్టపరిహారాలు, రైతు బంధు, ఇతర అంశాలపై మంత్రి తుమ్మలను ఆయన ఛాంబర్‌లో కలిసినట్లు వారు తెలిపారు. వారితో పాటు రాష్ట్ర నాయకులు పాకాల శ్రీహరి రావు, హనమకొండ జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్, వివిధ జిల్లాల అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి, యాదవ్ గౌడ్, రామలింగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# కులం పేరుతో భూకబ్జాలు చేస్తే సహించేది లేదు

నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త




వరంగల్‌తో పాటు నర్సంపేట లాంటి పట్టణాల్లో కొంత మంది కులం పేరుతో భూకబ్జాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని అదేవిధంగా రియల్‌ఎస్టేట్ పేరుతో భూకబ్జాలు చేసేవారి పట్ల కఠినంగా చర్యలు తీసుకుంటామని వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన కొంత మంది యువకులు గంజాయి, మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి జల్సాలతో విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలకు పాల్పడే వారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ భూములతో పాటు అసైన్డ్ భూములను కొంత మంది కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని సీపీ ఆదేశాల మేరకు ఇలాంటి ఎత్తులను గుర్తించి కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా యువత చేసే మోసాలకు ఎవరు భలికాకూడదని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అందరి సహకారంతో పట్టణాల్లో పెట్రోలింగ్ చేస్తూ ఎలాంటి నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఆర్ అండ్ బి అధికారులకు ఎందుకింత నిర్లక్ష్యం

### రాళ్లతో కూడిన మట్టి కుప్పలు పోశారు
### మరమ్మతులు చేయడం మరిచిపోయారు
### బండారుపల్లి రోడ్డుపై పొంచి ఉన్న ప్రమాదం
### మట్టి కుప్పలు పోసి నాలుగు గడిచిన పట్టించుకోరా

ములుగు, జనవరి 16, ప్రభాతవార్త :

ములుగు మండలంలోని బండారుపల్లి సమీపంలో రాళ్లవాగు పై బ్రిడ్జిపై రాళ్లతో కూడిన మొరం కుప్పలు పోసి చదును చేయడం మరిచారు. ఈ మట్టికుప్పలు రోడ్డుకు ఇరువైపుల పోసి ఉండటం, చదును చేయక పోవడంతో ఏ క్షణాన ప్రమాదం జరిగి ప్రజల ప్రాణాలు గాలిలో కలుసాయోనని పలువురు ఆవేదన చెందుతున్నారు. వివరాలలోకి వెళితే.., ములుగు జిల్లా కేంద్రం నుండి బండారుపల్లి వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్, కేశవాపూర్‌ల మీదుగా గణపురం మండలంలోని బుద్దారం మీదుగా గణపురం వెళ్లే రోడ్డు జూలై చివరి వారం, 2024 వ సంవత్సరంలో కురిసిన అతిభారీ వర్షాలకు బండారు పల్లి సమీపంలోని నుండి రామప్ప చెరువులోకి వెళ్లే రాళ్లవాగు పై నున్న బ్రిడ్జి ప్రక్కన గండి పడింది. దీనితో బ్రిడ్జికి ఉన్న గైడ్ వాల్ సైతం కూలిపోవడానికి సిద్దంగా ఉంది. ఈ రోడ్డు కట్ కావడంతో అప్పట్లో దాదాపు నెల రోజుల పాటు మరమ్మతులు చేయకపోవడంతో ఆర్టీసీ బస్సుతో పాటు వివిధ రకాల వాహ నాలు నుడువలేదు. పరకాల డిపోకు చెందిన బుద్దారం బస్సు ములుగు నుండి వయా పాలంపేట మీదుగా పరకాల వెళ్లేది. ఎట్టకేలకు బండారుపల్లి గ్రామానికి చెందిన ఓ రాజకీయ నాయకుడితో గండి పూడ్చేందుకు ట్రాక్టర్లతో రాళ్లతో కూడిన మొరం కుప్పలు పోసి గండి పూడ్చారు. గండి పూడ్చినప్పటికీ రోడ్డుకిరువైపుల ఉన్న మట్టి కుప్పలను చదును చేయలేయకపోవడంతో అక్కడ ఇరుకుగా మారింది. నిత్యం వాహా నాలు నడిచే ఈ మార్గాన రాత్రి పూట మట్టి కుప్పలకు వాహన చోదకులు ఢీకొని ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొంది. మట్టి కుప్పలు పోసి సుమారు ఐదు నెలలు కావస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మట్టి కుప్పలకు ఏదైనా వాహనం ఢీకొని ప్రమాదం జరిగితే తప్పా ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డుపై ఉన్న మట్టి కుప్పలను చదును చేయాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



# తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణం పూర్తి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**-జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా....**
**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు...**



*టేకుమట్ల, జనవరి 16, ప్రభాతవార్త*

మేడారం జాతర సమయానికి టేకుమట్ల మండలం చలి వాగు పై తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణానికి ఆర్,బి, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో ప్రతిపాదనలు తయారు చేసి సత్వరం తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం జూలై నెలలో వరదల కారణంగా టేకుమట్ల మండలం కేంద్రం రాఘవరెడ్డిపేట గ్రామాన్ని కలుపుతూ చాలివాగు పై నిర్మించిన వంతెన కూలి పోయి రాకపోకలు నిలిచిపోయిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కలిసి చలివాగు పై గల బ్రిడ్జిని, తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ప్రస్తుతం చలివాగు పై శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు మంజురూ అయినప్పటికి సుమారు 3 నుండి 5నెలల సమయం పడుతుందని మేడారం జాతర సమీపిస్తున్న తరుణంలో వాగు అవతలి గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. మొదటగా టేకుమట్ల మండలం అంకుషాపూర్ గ్రామ శివారు నుండి ప్రస్తుతం బ్రిడ్జి అవతలి వైపుకు సుమారు కిలో మీటరు దూరంలో మట్టి రోడు నిర్మాణానికి పరిశీలించారు. దానితో పాటు ప్రస్తుతం కూలిపోయిన బ్రిడ్జి పక్కన అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుత బ్రిడ్జి పక్కన తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణం చేపడితే బ్రిడ్జి శాశ్వత నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని తీసుకెళ్లడానికి ఈ రోడ్డు ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున మేడారం జాతరకు తరలి వెళ్తారు కాబట్టి ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని దాన్ని దృష్టిలో పెట్టుకోని వాగు అవతలి గ్రామాల ప్రజల సౌకర్యర్థం తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణన్ని ఫిబ్రవరి మొదటి వారంలోగా మట్టి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజవర్గంలో గత జూలైలో కురిసిన భారీ వర్షాలతో టేకుమట్ల రాఘవవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగు పై నిర్మించిన బ్రిడ్జి పిల్లరు కూలిన తరుణంలో కాలినడకన వెళ్లే వారికోసం, ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి వీలుగా తాత్కాలికంగా వంతెన ఏర్పాటు చేశారని తెలిపారు. మేడారం జాతర సమీపిస్తుండగా పెద్ద వాహనాలు వెళ్ళడానికి వీలు లేకపోవడంతో వివిధ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని టేకుమట్ల అంకాషాపురం గ్రామాల నుండి రాఘువరెడ్డిపేటకు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా చలివాగు పై యుద్ధప్రాతిపదికన తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు ఫిబ్రవరి మొదటివారంలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో టేకుమట్ల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, సర్పంచ్ సరోత్తం రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నునేటి రమేష్, ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ అకుల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మాజీ వైస్ఎంపి సట్ల కొమురయ్య మాదం కొమురయ్య రాఘవరెడ్డిపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోర్లేపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, ఈ ఆర్మరియుబి వెంకటేశ్వర్లు, మాతే రాజమౌళి, ఈ పంచాయితీ దీలిప్ కుమార్ అధికారులు, తహశీల్దార్ మంజుల, ఎంపిడిఓ అనిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షలు కోటగిరి సతీష్‌గౌడ్,ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.




## మహనీయుల చిత్ర పటాల బహుకరణ..



*టేకుమట్ల, జనవరి 16, ప్రభాతవార్త*

గర్మిళ్ళపల్లి గ్రామంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దాసరపు వెంకటేష్ ఆధ్వర్యంలో మకర సంక్రాతి సందర్భంగా ఎస్సీ కామ్యునిటి హాల్ భవనానికి మహనీయుల చిత్రపటాలు అమర్చాలని గ్రామ పెద్దలను కోరగా ఇందుకుగాను ఏడుగురు ప్రముఖ వ్యక్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడ ం జరిగిందన్నారు. దాతలు అంబేద్కర్ చిత్ర పటానికి సలిగంటి సంపత్ కుమార్ (వార్డు మెంబర్, శ్రీసీత రామ దేవస్థానం చైర్మన్ గర్మిళ్ళపల్లి), బాబు జాగ్జీవన్ రాం చిత్ర పటానికి దొంతుల శ్రీనివాస్, సావిత్ర భాయ్ పూలే చిత్ర పటానికి బొజ్జపెల్లి ప్రభాకర్, ఏపిజే అబ్దుల్ కలాం చిత్ర పటానికి దాసారపు సుమన్ మహాత్మాజ్యోతి బాపూలే చిత్ర పటానికి, బండారి రాంబాబు, మథర్‌తెరిసా చిత్ర పటానికి సోమిడి తిరుపతి, స్వామి వివేకానంద చిత్ర పటానికి కోయ్యాడ సురేందర్, అందజేయడం జరిగిందన్నారు. వారికి అంబేద్కర్ యువజన సంఘం అభినందిస్తూ కృతజ్ఞతలు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ముఖ్య సలహాదారులు రేణుకుంట్ల గోపాల ్, దాసారపు సదానందం, ఉపాధ్యక్షులు బొల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి దాసారపు వంశీ, కోశాధికారి దాసారపు రాకేష్ సహాయ కార్యదర్శి మారపల్లి నాగరాజు, ప్రచార కార్యదర్శి కన్నూరి తిరుపతి, గ్రామ 8వ వార్డు సభ్యులు దాసారపు రమేష్ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు దాసారపు సురేందర్, సీనియర్ నాయకులు దాసారపు సతీష్, దాసారపు భాస్కర్, కళాధర్, మధుకర్, ప్రస్తుత కమిటీ సభ్యులు దాసారపు కుమార్, బొల్లి సురేష్, బొల్లి నవీన్ రేణుకుంట్ల కుమార్, చందు దాసారపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంటలో నమ్మకానికి నరకయాతన

**మిల్లుకు చేరాల్సిన ధాన్యం ప్రక్కదారి**
**డిసిఎం డ్రైవర్, ఆటో డ్రైవర్‌తో కుమ్మక్కు**
**వరి ధాన్యం కాజేసిన నమ్మక ద్రోహులు**
**నల్లగుంటలో రైతులను దోపిడి చేసిన వైనం**
**మాటువేసి పట్టుకున్న గ్రామానికి చెందిన రైతులు**
**పరారీలో డిసిఎం డ్రైవర్ చంద్రగిరి రఘువరన్**
**పోలీసుల అదుపులో ఆటో డ్రైవర్ ఇటికాల కుమార్**
**ఆయనకు సహకరించిన గ్రామానికి చెందిన మరో వ్యక్తి సదయ్య**
**వడ్ల దొంగతనం కేసులో ముగ్గురిపై కేసు నమోదు : ఎస్సై చల్లా రాజు**





**వెంకటాపూర్, జనవరి 16, ప్రభాతవార్త :**

ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లుకు బస్తాలు తరలించే డిసిఎం డ్రైవర్, ఆటో డ్రైవర్‌తో కలిసి కాజేసిన సంఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో సోమవారం రాత్రి జరిగింది. ఈ సంఘటనలో గత కొద్ది రోజుల నుండి రైతుల ధాన్యం కాజేస్తుండగా అనుమానం వచ్చిన రైతులు మాటు వేసి మిల్లుకు తరలించే ధాన్యం బస్తాలను మార్గమధ్యంలో డిసిఎం డ్రైవర్ చంద్రగిరి రఘువరన్, ఆటో డ్రైవర్ ఇటికాల కుమార్ లు కాజేస్తుండగా ప్రత్యక్షంగా పట్టుకున్నారు. విషయం తెలుసుకున్న వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ఆధ్యర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే డిసిఎం డ్రైవర్ పరారీ కాగా, ఆటో డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని ధాన్యం బస్తాలతో కూడిన ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలిసిన వివరాల ప్రకారం.., నల్లగుంట గ్రామానికి చెందిన పేర్ల రవి తనకున్న వ్యవసాయ భూమిలో స్వర్ణ వడ్లను సాగుచేయగా సుమారు 900 బస్తాలు దిగుబడి సాధించారు. వరి ధాన్యం తేమ లేకుండా ఆరబెట్టి ఐకేపి సెంటర్ నుండి గన్నీ బస్తాలను తీసుకొచ్చి ధాన్యంను నింపి డిసిఎంలో లోడ్ చేయించి వెళ్తుర్ల పల్లి రజాక్ రైస్ మిల్లుకు సంబంధించిన డిసిఎంలోనే మిల్లుకు తరలిస్తున్నారు. సంక్రాంతి పండుగైనప్పటికీ రైతు పేర్ల శ్రీనివాస్ పెద్ద మనస్సుతో వారికి భోజన సదుపాయం సైతం కలిగించారు. అయితే ఐకేపి కేంద్రం ద్వారా ఉదయం నుండి డిసిఎంలో రెండు ట్రిప్పులు మిల్లుకు తరలించిన వారు రెండు సార్లు కూడా పాలంపేట సాపు తీగ పొదల సమీపంలోని వడ్ల బస్తాలను దాచిపెట్టి ఆ తరువాత ఆటో డ్రైవర్ మరో వ్యక్తితో కలిసి వడ్ల బస్తాలను అక్కడి నుండి నల్లగుంట గ్రామంలోని డబుల్ బెడ్రూం లకు తరలించి అందులో దాచిపెట్టారు. అదే రోజు రాత్రి 7 గంటల సమ యంలో ధాన్యం మూడో ట్రిప్పు ను కూడా తరలించే క్రమంలో అనుమానం వచ్చిన రైతులు మాటువేసి రాత్రి డిసిఎంను అనుమానం రాకుండా బైక్ పై వెంబడించారు. పాలంపేట గ్రామ సమీపంలోని సాపు తీగల పొదల వద్ద డిసిఎంను నిలిపి డ్రైవర్ 6 బస్తాలను కిందికి వేయగా, అటో డ్రైవర్ తో పాటు మరో వ్యక్తి కలిసి ప్రయాణీకులను తరలించే అటో లో వేసుకున్నారు. ఇదంతా ధాన్యం యజమాని రైతు పేర్ల శ్రీనివాస్ కొద్ది దూరంలో తోటి రైతులతో కలిసి ప్రత్యక్షంగా గమనించి, ఆటో దగ్గరికి వచ్చి నిలదీశారు. వడ్లను దొంగిలించిన సంఘటనను తన సెల్ ఫోన్ లో బందించారు. రైతుల రాకను గమనించిన డిసిఎం డ్రైవర్ రఘువరన్ వ్యాన్‌ను రోడ్డుపైనే నిలిపి తాళం చెవులను పట్టుకొని పరారయ్యాడు. విషయం తెలుసుకున్న వెంకటాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆటో డ్రైవర్‌ను ఆటోతో సహా పోలీసు స్టేషన్‌కు తరలించి విచారణ చేపడుతున్నట్లు తెలిసింది.

## రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**దుగ్గొండి, జనవరి 16, ప్రభాతవార్త**

రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని మైసంపల్లి, ముద్దునూరు గ్రామంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, డాక్టర్ మౌనిక, మాజీ సర్పంచ్ మాచర్ల దేవేందర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఏఎన్ఎం రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## ఘనంగా పంచవటి కళ్యాణం

*స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి16 ప్రభాతవార్త :*

మకర సంక్రాంతి పండుగ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి జంట పట్టణాల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో స్థానిక సిరిపురం గార్డెన్‌లో సోమవారం పంచవటి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల క్షేమం కోరుతూ శివపార్వతుల కళ్యాణం, సీతారామచంద్రుల,రుక్మిణి కృష్ణుల, తులసీ, గోదా రంగనాథుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా నువ్వులు, బియ్యం, చక్కెర, పసుపు, కుంకుమలతో నోమునోచి దేవతలకు సమర్పించన అనంతరం వాటిని అందరు పంచుకున్నారు. ఈవిధంగా ఆర్యవైశ్యులందరూ కుటుంబ సమేతంగా ప్రతిఏటా అందరి క్షేమం కోరుతూ పంచవటి కళ్యాణం నిర్వహిస్తామని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు.

## అంగరంగవైభవంగా కొనసాగుతున్న బంజర మల్లన్న జాతర

*దేవరుప్పుల, జనవరి16 ప్రభాతవార్త :*

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు రెవెన్యూ పరిధిలోని బంజర గ్రామంలో ప్రతియేటా సంక్రాంతి రోజున జరిగే బంజర మల్లన్న జాతర అత్యంత వైభవంగా కొనసాగుతుంది. కోరిన కోర్కెలు తీర్చే బంజర మల్లన్నకు తమను చల్లగా కాపాడమని భక్తులు బంజర మల్లన్న గోవిందా అంటూ చేసిన జయజయ ధ్వనులతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పెద్దమడూరు మాజీ ఎంపీటీసీ జోగు భిక్షపతి ఆధ్వర్యంలో జోగు బ్రదర్స్ అన్ని వసతులు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా మకరసంక్రాంతి వేడుకలు

*జఫర్‌గడ్, జనవరి16 ప్రభాతవార్త :*

మండలంలోని అన్ని గ్రామాల్లో మకరసంక్రాంతి వేడుకలను ప్రజలు అంగరంగవైభవంగా కన్నుల పండువగా జరుపుకున్నారు.సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని జఫర్‌గడ్ మండలకేంద్రంలో సంక్రాంతి పండుగ పర్వదినంను డప్పుచప్పుళ్లతో అంగరంగవైభవంగా జరుపుకున్నారు.మొదటగా శివసత్తులు గజ్జల సప్పుడుతో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా గ్రామం తిరుగుతూ ఆంజనేయస్వామి గుడివద్ద కొబ్బరికాయ కొట్టి అయినవోలు తీర్థానికి బయలుదేరారు. కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలు ఐకమత్యాన్ని పెంచుతాయి

### కౌన్సిలర్ జక్కుల అనిత

*జనగామ, జనవరి16 ప్రభాతవార్త ;*

క్రీడలు ఐకమత్యాన్ని పెంచుతాయని జనగామ 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత తెలిపారు.సోమవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వార్డు ఆంజనేయ యూత్ వారి సహకారంతో క్రీడోత్సవాలను ఘనంగా జరిపించారు.ఈవేడుకలకు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాదవ్ పాల్గొని ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...యువతకు ఐక్యమత్యాన్ని పెంచడంతో పాటు మానసిక ఉల్లాసానికి ఈక్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎండి కమలుద్దీన్,కందుల రాజు, కెమిడి కృష్ణ, మాటూరి శ్రీను, పండుగ సాయి, మార్క ప్రవీణ్, నీమ్మ రాకేష్, రాఘవులు, మహేష్, శంకర్, మనోహార్, నరేష్, సతీష్,రాజు, తదితరులు ఉన్నారు.



## జాతరకు పోటెత్తిన భక్తజనం

### -శివసత్తులు పూనకాలతో హోరెత్తిన ఆలయ ప్రాంగణం

*పాలకుర్తి, జనవరి16 ప్రభాతవార్త :*



మండలంలోని బమ్మెర గ్రామశివారులోని ఆలేటి ఎల్లవ్వ జాతరకు భక్తజనం పోటెత్తింది సోమవారం మండలంలోని పలు గ్రామాల ప్రజలతోపాటు సూర్యాపేట హన్మకొండ వరంగల్ జిల్లాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారికి పూజలు నిర్వహించారు.వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తోపాటు వివిధ గ్రామాలనుంచి శివసత్తుల పూనకాలతో బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.ఆలయం ముందు పట్నాలు వేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం చుట్టు బండ్లు తిప్పి భక్తిని చాటుకున్నారు.జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

*రఘునాథపల్లి, జనవరి16 ప్రభాతవార్త ;*



యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణీంచాలని పోలీస్ కానిస్టేబుల్స్ కొత్తపల్లి రాజేందర్, భీర్రు భాస్కర్ అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడల్లో పాల్గొని వారు మాట్లాడారు..గ్రామాల్లోని యువత తొటి మువతకు చదువుతో పాటు క్రీడలపై అసక్తి కలిగించి వారిలో ఉన్నా నైపుణ్యతను వెలికితీయాలని పిలుపునిచ్చారు. అలాగే యువత సన్మార్గంలో నడుచుకుంటూ తల్లిదండ్రుకలను, గ్రామనికి పేరు తీసుకరావాలని యువతకు అవగాహాన కల్పించారు.అనంతరం క్రీడల్లో గెలుపోందిన టీమ్‌లకు బహుమతులను అందించారు.కార్యక్రమంలో కదారి శ్రీనివాస్, భీర్రు ప్రవీణ్ కుమార్,సమ్మయ్య, శంకర్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా సంక్రాంతి వేడుకలు

### ఘనంగా ముగ్గుల, పతంగుల పండుగా

*జనగామ ప్రతినిధి, జనవరి16 ప్రభాతవార్త ;*

జిల్లా ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని వైభవోపేతంగా జరుపున్నారు. పాఠశాలలకు సేలవులు రావడంతో యువతతో పాటు పెద్దలు, కుంటబ సమేతంగా వేడుకల్లో భాగంగా చిన్నారులతో పతంగుల పండుగలను జరుపుకున్నారు.పట్టణాల్లో , గ్రామాల్లో వార్డుల వారిగా మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. అలాగే పలు ఆలయాల్లో హిందు సాంప్రదాయ ప్రకారం గోమాత పూజలను ఘనంగా జరిపించారు.ఈమేరకు అధికారులు, పోలీసులు సైతం ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను అందించారు.



## సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

*గార్ల, జనవరి16 ప్రభాతవార్త:*



మన సంస్కృతి సాంప్రదాయాలను వదిలివేయకుండా కాపాడుకుంటు భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మేజర్‌పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలకేంద్రంలో డివైఎఫ్ఐ, ఐద్వ ఆద్వర్యంలో మహిళలు, యువతులకు నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా పోటీలలో ప్రధమ స్థానంలో గన్నేబోయిన సంధ్య, ద్వితీయ స్థానంలో ఎండి నస్రీన్, తృతీయ స్థానంలో వి.సంధ్యరాణి, నాల్గవస్థానంలో కె.అలివేలు, బహుమతులు, పాల్గొన్న ప్రతిమహిళలకు ప్రోత్సాహక బహుమతులు వారి చేతుల మీదుగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతు గ్రామాలలో మన సంస్కృతిని, సంప్రదాయాలను పండుగల విశిష్టతలను గుర్తు చేయడానికి, మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ముగ్గుల పోటీలను నిర్వహించడం ఎంతో అభినందనీమైన కార్యక్రమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడానికి మహిళలు ముందుకు రావాలని, తమ నైపుణ్యాలను వెలికితీయాలని సూచించారు. అలవాల సత్యవతి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, పోలీస్‌హెడ్‌కానిస్టేబుల్ బాలకృష్ణ, ఐద్వ మండల అద్యక్షురాలు మల్లెల నాగమణి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వంగూరి కొండయ్య, మాజీసర్పంచ్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, వివిధ సంఘాల నాయకులు నాగేశ్వరావు, శ్రీనివాస్, యాకూబ్‌పాష, లోకేష్, మహేష్, మౌనిక, రాజేష్, లక్ష్మీ, నాగమణి, సుజాత, పవన్, మాజీ నాయకులు అలవాల రామకృష్ణ, తదితరులున్నారు.

## ఘనంగా తిప్పారెడ్డి ప్రధమ వర్ధంతి వేడుకలు

*అశ్వాపురం,జనవరి16,ప్రభాతవార్త.*

ప్రస్తుత మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను 1962వ సంవత్సరంలో తన స్వంత ఖర్చులతో పూరిపాకలో ప్రారంభించి వందలాదిమంది విద్యార్ధులకు విద్యాబుద్దులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పాఠశాల ప్రధమ ఉపాధ్యాయుడు స్వర్గీయ తిప్పారెడ్డి నారాయణరెడ్డి ప్రధమ వర్ధంతి వేడుకలను సోమవారం మొండికుంటలోని ఆయన స్వగృహంలో కుటుంబసభ్యులు బంధువులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్గీయ మాస్టారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తమ తండ్రిగారి జ్ఞాపకార్ధం మల్లెలమడుగు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రవాస భారతీయుడు రాంరెడ్డి పూర్వ శ్రీవిద్య విద్యాసంస్థల కరస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి జాలె జానకిరెడ్డి జాలె రామకృష్ణారెడ్డి దైద నారాయణరెడ్డి కందాల వెంకటరెడ్డి బండారు రవీందర్‌రెడ్డి కందిమళ్ళ సత్తిరెడ్డి తునికేసి పిచ్చిరెడ్డి సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి గజ్జెల లక్ష్మారెడ్డి రణబోతుల వెంకటరెడ్డి రాంరెడ్డి యడవెల్లి రాంరెడ్డి తిప్పారెడ్డి శ్రీనివాసరెడ్డి దామోదర్‌రెడ్డి పిట్ట వెంకటరెడ్డి యుటిఎఫ్ నాయకులు సర్గం జనార్ధన్ బొల్లు ఐలయ్య మణుగూరు శ్రీ విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ సామ సాంబశివరెడ్డి రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ స్వర్గీయ మాస్టారి సతీమణి సరోజన కుటుంబసభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికసంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన పాయం

*అశ్వాపురం,జనవరి16,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మొండికుంట భవన నిర్మాణ కార్మికసంఘం నూతన క్యాలెండర్‌ను మంగళవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మణుగూరులోని క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మొండికుంట భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు సర్వ కృష్ణ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ సంఘం గౌరవ అధ్యక్షులు చుంచు వీరాలు ఉపాధ్యక్షుడు దారపు శ్రీను కార్యదర్శి పసుల ప్రభాకర్ రైటర్లు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగిన శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి జాతర

**-తరళివచ్చిన భక్తులు**

**-ఎమ్మెల్యే దొంతి ప్రత్యేక పూజలు**

**-పోలీసుల గట్టి పటిష్టబందోబస్తు**

**చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలోని శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి జాతర అంగరంగ వైభవంగా కొనసాగింది. మకర సంక్రాంతిని పురస్కరించుకొని సోమవారం మహాజాతర కొనసాగింది. ఉదయం నుండే జాతర సాయంత్రంతో భక్తుల తాకిడి పెరగగా రాత్రంతా జాతర భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి తరళివచ్చిన భక్తులు, ఆలయం లోని శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి దూపదీప నైవేద్యాలు సమర్పించి కానుకలు సమర్పించుకున్నారు. వేదపండితులు సముద్రాల సుదర్శనచారిల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆలయం ముందు ఉన్నటువంటి గద్దెవద్ద భక్తుల తాకిడి కొనసాగింది. కోరిన కోర్కెలు తీర్చాలంటూ కొంత మంది సంతానం కలగాలంటూ మరికొంత మంది పాడిపంటలతో కుటుంబ సభ్యులను చల్లంగా ఉండాలంటూ మరికొంత మంది స్వామివారిని వేడుకున్నారు.



**ఎమ్మెల్యే దొంతి ప్రత్యేక పూజలు..**

కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన కుమారుడు అభియుక్తరెడ్డితో కలిసి జాతరకు తరళివచ్చారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం తొలిసారిగా గ్రామానికి రావడంతో గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వీరితో పాటే గ్రామ పార్టీ అధ్యక్షుడు చిందం కుమార్, చీకటి పెద్ద రాజు, ఓరుగంటి ప్రభాకర్‌రావు, మాదారపు చంద్రయ్య, చీకటి చిన్నరాజు, పులి అశోక్ తదితరులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అద్యక్షులు నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యగోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, కిసాన్ సెల్ అద్యక్షుడు కద్దూరి సంపత్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు బండి హరీష్‌లు ఉన్నారు.

**పోలీసుల పటిష్టబందోబస్తు..**

కాగా జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ఐ పస్తం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గట్టి నిఘా కొనసాగించారు. జాతర మొదలైన నాటి నుండి పూర్తియిన వరకు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా జాతర ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు నిర్వాహకులు, గ్రామపంచాయతీ ఊపిరి పీల్చుకున్నారు. కాగా భక్తుల సౌకర్యార్థం గ్రామపంచాయతీ ఆధ్వర్యలో తగు సౌకర్యాలు కల్పించారు.

# పాఖాల తైబందిపై స్పష్టత ఏది

**ఖానాపురం, జనవరి 16, ప్రభాతవార్త**

డిసెంబర్ 18న పాఖాల తైబందికి పూర్తి సాగు ఇస్తామని ప్రకటించి నేటి వరకు కూడా స్పష్టత లేకుండా ఏకాల్వ ఇవ్వడం లేదో తెలియకుండా రైతులను ఎందుకు అయోమయానికి గురి చేస్తున్నారని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావులు ప్రశ్నించారు. మండల కేంద్రంలో మంళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ పాఖాల తైబంది కింద ఏ సంవత్సరం లేనంతా ఈ సంవత్సరం తైబంది సాగు గురించి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. పూర్తి సాగు ఇస్తామని ప్రకంచాకే రైతులందరు సాగుకు సన్నద్ధమై నారుమల్లు పోసుకొని నాటుకు సిద్ధమైన తరుణంలో రైతులను అయోమయానికి గురిచేస్తు న్నారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. పాఖాల ఆయకట్టుకు సాగునీరిచ్చే ఆలోచన ఉందా లేదా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాఖాలకు పూర్తి సాగు ప్రకటించి ఒక్క ఎకరా కూడా ఎండకుండా సాగునీరందించిన నాయకుడు మా పెద్ది సుదర్శన్‌రెడ్డి అని అన్నారు. అర్హత లేని నాయకులు కూడా పాఖాల కాల్వలపై పెత్తనం ఏందని అన్నారు. రైతులకు ఏ నష్టం జరిగినా కూడా ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని



వారన్నారు. ఎమ్మెల్యేకు నీళ్లివ్వడం చాతకాకపోతే రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పి బిఆర్ఎస్ పార్టీకి అప్పచెప్పండని పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో వందశాతం నీటిని రైతులకు అందిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, రాగంపేట సర్పంచ్ ఐలయ్య బాబురావు, మౌలానా, మచ్చిక అశోక్, పూలునాయక్, యాకుబ్‌పాషా, రాదారపు అశోక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు



**నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త**

స్థానిక పట్టణం యందు 15 జనవరి 2004 ఆదివారం రోజున సాయంత్రం ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతిలో అయ్యప్పస్వామి ఆభరణాలు మాదారం చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్తా, శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా స్వగృహంలో పూజలు నిర్వహించగా మాలాదార స్వాములు భక్తులు, మంగళ వాయిద్యాలు టపాసుల సంబరాలతో ప్రధాన రహదారుల గుండా గ్రామ ప్రజలు దర్శనం చేసుకోగా ఆలయంలోకి ప్రవేశించగా ఆలయ చైర్మన్ శిరస్సుపై ఆభరణాలు తీసుకొని ఆలయ అర్చకుల చేతుల మీదుగా గర్భగుడిలో స్వామివారికి అలంకరించి పూజలు జరిపించగా మకర సంక్రాంతి జ్యోతులు ఆలయ శిఖరంపై వెలిగిస్తూ శబరిమలై జ్యోతి దర్శనం ప్రజలకు ఆసక్తికరంగా అనిపించింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు గురుస్వాములు, గుమస్తాలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి



**చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త**

పాఠశాల కళాశాల స్థాయి నుండే యువత పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని కళా మ్స్ ఫౌండేషన్ అధ్య క్షుడు ఎండి. బాషు మియా అన్నారు. మండ లంలోని ఉప్పరపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన డివిజన్ స్థాయి కబడ్డీ క్రీడా పోటీల్లో బహుమతుల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎంతో మంది యువకులు వివిధ రంగాల్లో రాణిస్తున్నాం న్నారు. మయాన్ని వృదా చేయకుండా యువత సత్‌ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఇటీవలే గ్రామానికి చెందిన కాసాని కీర్తిప్రసన్న జాతీయ స్థాయిలో వీర్‌గాథ కార్యక్రమంలో సత్తాచాటి ఎంపికైనట్లు తెలిసిందే. ఈ మేరకు విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. పెరుమాండ్ల మానస శ్రీధర్ ండ్డి, అందె వెంకటేశ్వర్లు, వట్టె శ్రీనివాస్‌రెడ్డి, పులి దేవేందర్, పులి హరీష్, నర్సారెడ్డి, పెల్లి ప్రభాకర్, మహేందర్‌రెడ్డి, రాజు, సమ్మెట బిక్షపతి, తదితరులు ఉన్నారు.

# నర్సంపేట వార్త

## క్రీడలలో గెలుపు ఓటములు సమానమే



**నల్లబెల్లి, జనవరి 16, ప్రభాతవార్త**

క్రీడలు స్నేహసంబందాలను మెరుగు పరచడంతో పాటు గెలుపు ఓటములు సమానమని మాజి ఎంపిపి బానోతు సారంగపాణి పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరిగిన కబడ్డీ, వ్యాసరచన, రంగవల్లి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ముందుగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మద్దికాయల ఓంకార్‌తో పాటు అమరవీరుల స్మారకార్థం ఈ క్రీడా పోటీలను నిర్వహించినట్లు తెలంగాణ రైతన్న సాయుద పోరాట యోదుడు నాగవెల్లి కొమురయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు గెలుపే లక్ష్యంగా కష్టపడి ఇష్టంగా క్రీడలలో పాల్గొని గెలుపు ఓటములను సమానంగా చూడాలని ఆయన సూచించారు. క్రీడలు యువతరానికి మానవ సంబందాలను మెరుగుపరిచేందుకు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. అనంతరం అమరవీరులకు ఘన నివాళి అర్పించి విజేతలు అయిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కుసుంబ బాబురావు, ఏఐఎఫ్‌డిఎస్ సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, కడియాల మనోహర్, మాజీ వైస్ ఎంపిపి పాలెపు రాజేశ్వర్‌రావు, దేవేందర్, శ్రీనివాస్, కోర్నెల్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గల పోటీ విజేతలకు బహుమతుల పంపిణి

**చెన్నారావుపేట, జనవరి 16, ప్రభాతవార్త**

చెన్నారావుపేట గ్రామంలో ముగ్గులపోటీల విజేతలకు సోమవారం రాత్రి బహుమతుల పంపిణి చేపట్టారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కాలనీలో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో కొసవాడలో వినాయక యువ కమిటీ ఆధ్వర్యంలో మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి సహయాంతో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. కాలనీలో జంగిలి శృతి ప్రథమ బహుమతి, కేశపాక జ్యోతి ద్వితీయ బహుమతి, కొమ్ముల జ్యోతి, తృతీయ బహుమతి సాదు పావని నాల్గో స్థానంలో నిలిచారు. అలాగే కొసవాడలో ఎదురబోయిన లావణ్య ప్రథమ, చిలుపూరి రాధిక ద్వితీయ, అల్లాడి స్రవంతి తృతీయ, ఎదురబోయిన అనిత నాల్గొ బహుమతితో ముందు నిలిచారు. వీరితో పాటే పాల్గొన్న మహిళలకు కృష్ణచైతన్యరెడ్డి చేతుల మీదుగా బహుమతులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు బారపాక నవీన, నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, బర్ల దేవదాసు, కొనకటి రమేష్, జంగిలి సదయ్య, వినాయక యూత్ కమిటీ బాధ్యులు ఉప్పునూతన రాజు, ననుమాస సాయికుమార్, బండి గణేష్, రంజిత్, పలుక రాజు, ఉప్పుల రాజు, కుసుమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అభయహస్తం హామీని అమలు చేయాలి

*భూపాలపల్లిరూరల్, జనవరి16, ప్రభాతవార్త*

అంబేద్కర్ అభయహస్తం హామీని వెంటనే అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు పీక రవికాంత్ డిమాండ్ చేశారు. పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అంబేద్కర్ అభయహస్తం కింద ఎస్సీ, ఎస్టీలకు 12 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించటం జరిగిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ 18 శాతం పెంచుతామని, ఎస్సీ వర్గీకరణ చట్టానికి చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో హామీ ఇవ్వటం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దళితులను




మోసం చేసిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు. లేని పక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరేళ్ల జోసఫ్, ఎండి షాబిర్, ఎండి యాకుబ్‌పాషా, బలెం రాజ్‌కుమార్, కసరబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్మీ దినోత్సవం

*భూపాలపల్లి, జనవరి16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో 76వ ఆర్మీ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్‌కుమార్, డిఎస్పీ రాములు, సీఐ రాంనర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు చల్లూరి సమ్మయ్య, మధు, ఇస్లావత్ దేవన్, సంఘం అద్యక్షులు బేతోజు మురళీకృష్ణ, సలహాదారులు సత్యనారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి కే జనార్ధన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

*భూపాలపల్లి, జనవరి16, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని వేశాలపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురజాల నర్సయ్య జ్ఞాపకార్థం ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహించారు. బహుమతుల కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిధిగా హాజరై విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లూరి సమ్మయ్య, మధు, ఇస్లావత్ దేవన్, బట్టు కర్ణాకర్, బుర్ర కోంరయ్య, ఆకుల మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ సంఘం క్యాలండర్ ఆవిష్కరణ

*భూపాలపల్లి, జనవరి16, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని సుబాస్‌కాలనీ ఆదర్శ పద్మశాలీ సంఘం నూతన సంవత్సర క్యాలండర్‌ను సంఘం అద్యక్షుడు కొండ శ్రీనివాస్ ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అద్యక్షులు గోరంటల విక్రంసేన, ఉపాద్యక్షుడు చీకటి తిరుపతి, కోశాధికారి కూచన కిషన్‌ప్రసాద్, సహాయ కార్యదర్శులు కౌట్ల అశోక్‌కుమార్, వావిలాల మహేందర్, కార్యవర్గ సభ్యులు బూర్ల రమేష్, మామిడాల లక్ష్మన్, పాశికంటి శ్రీనివాస్, సలహాదారులు కుసుమ క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న

*భూపాలపల్లి, జనవరి16, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని మూడు వార్డులలో ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని 1, 14, 30 వార్డులలో పర్యటించిన ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు కాలనీ వాసులు ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌కు ఆదేశాలు ఇస్తామని ప్రకటించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చట్టబద్దంగా చట్టబద్దత చేయాలని, అవినీతికి పాల్పడిన అధికారులను, కాంట్రాక్టర్‌లపై ఉక్కుపాదం మోపాలని ఎంఎల్ఎ అన్నారు.

## జాతీయ స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

*మొగుళ్ళపల్లి,జనవరి16,ప్రభాతవార్త :*



ఈ నెల12,1314 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరగిన షూటింగ్ బాల్ సౌత్‌జోన్ జాతీయ స్థాయి క్రీడా పోటిలలో మండలంలోని కొర్కిశాల కేజిబివి విద్యార్థులు సత్తా చాటారు. షూటింగ్ బాల్ తెలంగాణ సినియర్ మహిళల,జునియర్ బాలికల జట్ల విభాగాలలో సిహెచ్.స్పందన బ్రౌజ్ మేడల్,ఏ.వైష్ణవి సిల్వర్ మెడల్ సాదించినట్టు పాఠశాల ప్రిన్స్‌పాల్ బి.శైలజ తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచే విదంగా శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు యు.శ్రావణి ని మంగళవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం,తోటి విద్యార్థులు అబినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గల పోటీలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామంలో మంగళవారం వజ్జ నాగేశ్వరరావు జ్ఞాపకార్థం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. అందరూ కలిసి గ్రామస్తులు ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తొలుత గ్రామస్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామస్తులు, యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్)లో మణుగూరు మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరపాటి సౌజన్య, నాగరాజు, సత్యనారాయణ, జీవరత్నం, అజీమ్, కృష్ణ, కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



కరకగూడెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన దొడ్డి సమ్మయ్య ఇళ్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిబూడిదైపోయి కుటుంబం అంత నిరాశ్రయులుగా మారారు. దీంతో సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 డంపర్ మెయింటినెన్స్ కార్మికులు అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన దొడ్డి సమ్మయ్య కుటుంబానికి రూ.15వేలు, 25 కేజీలు బియ్యం మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం రాజారావు, వై.రాంగోపాల్, రాంనర్సయ్య, జీవరత్నం, వెంకటరత్నం, నారాయణ, శ్రీనివాస్, అబ్దుల్ రవూఫ్, ఖాజూద్దీన్, నరేష్, నవీన్, సామాజిక కార్యకర్త కర్నే రవి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన గణేష్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 16 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) లో మంగళవారం మణుగూరు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్‌టీయూసీ నేత గణేష్‌రెడ్డి కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ సాంప్రదాయాలను కాపాడే బాధ్యత మనందరిపై ఉంది

మరిపెడ,జనవరి16,ప్రభాతవార్త

గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలతోపాటు గ్రామీణ కళను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సామాజిక ఉద్యమకారులు, సీనియర్ పాత్రికేయులు జిన్న లచ్చయ్య అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సీనియర్ విభాగంలో తమ కళలతోపాటు నైపుణ్యతను ప్రదర్శించి ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. జడ్జిగా వ్యవహరించిన జిన్న లచ్చయ్య మాట్లాడుతూ గ్రామంలో గత



అనేక సంవత్సరాలుగా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న క్రీడలకు ఈయేడాది ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. సీనియర్ విభాగంలో జినక సౌజన్య ప్రథమ బహుమతి, జినక సంధ్య ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి ఆదేవు మల్లేశ్వరికి అందజేశారు. జూనియర్ విభాగంలో జినక వర్షిని ప్రథమ బహుమతి, ఎన్.అశ్విని ద్వితీయ బహుమతి, బి.అమ్ములు తృతీయ బహుమతులు గెల్చుకున్నారు. సీనియర్‌కు రూ.1000, జూనియర్‌కు రూ.500 కలపాక అనిల్ డోనేషన్ చేశారు. యువజన సంఘం యూత్ అధ్యక్షులు జినక నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘం లీడర్లు తీగల లలిత, దూరు సుజాత, యువజన సంఘం సభ్యులు ఉపేందర్, ఉదయ్, దిలీప్, మధు, ఉపేందర్, స్టాలిన్, రాజు, చింటు, చరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పిండివంటలు అందజేసిన డిహెచ్‌పి

### -ఇంటింటా శ్రీరామ సంక్రాంతి

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి16,ప్రభాతవార్త

పేదల సేవయే పరమాత్మ సేవ అని దళిత హిందుపరిషత్ కార్యనిర్వాహక్ గొర్రె చిట్టిబాబు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి, అనంతాద్రి రోడ్‌లో ఉన్న నిరాశ్రయులకు డిహెచ్‌పి ఆధ్వర్యంలో శ్రీరామసంక్రాంతి నిర్వహించి పేదలకు పిండివంటలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవలు తెలియక పండుగ జరుపుకునే స్థోమతలేని



అట్టడుగు వర్గాల్లో ధార్మిక భావాలు నింపడం కోసం దళిత హిందుపరిషత్ కృషి చేస్తుందన్నారు. రోజురోజుకు దిగజారుతున్న మానవీయ విలువల పరిరక్షణ కోసం, ప్రజల్లో భక్తిభావం పెంపొందింపజేసి దైవ కార్యాలయాలకు దగ్గర కావాల్సిన అవసరం ఉందన్నారు. పండుగ పూట మేమున్నామని కొందరికైనా భరోసా ఇచ్చి డిహెచ్‌పి సంస్థ కుటుంబాల్లో చేసుకున్న పిండివంటలు దీనులకు ఆహారంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దళితహిందు పరిషత్ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, ఇసంపెల్లి సాయికుమార్, నెమ్మది భారతమ్మ, కుక్కముడి సాయిలమ్మ, అన్నెపర్తి రమ్య, పుచ్చకాయల రాజమ్మ, ఉపేంద్రమ్మ, గౌరారపు వెంకటమ్మ, పూజిత పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయక కార్యక్రమాలతో నేనుసైతం పయనం

### -క్యాంపు కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపి కవిత

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి16,ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యాలపై ప్రజలలో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో నేనుసైతం స్వచ్ఛంద సేవాసంస్థ స్ఫూర్తిదాయక ప్రయాణం చేస్తుందని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత అన్నారు. నేనుసైతం సంస్థ బాధ్యులు రూపొందించిన 2024నూతన



సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భావితరాలకు బతికున్న భూమిని బహుమతిగా ఇవ్వాలనే చైతన్యాన్ని ప్రజల్లో నింపుతూ నేనుసైతం బాధ్యులు గత కొన్ని సంవత్సరాలుగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్నారన్నారని కొనియాడారు. నేనుసైతం సంస్థ నిర్వాహకులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ప్రకృతమ్మకు తమవంతు కొంతైనా సేవ చేయాలని ఆమె పిలుపునిచ్చారు. నేనుసైతం రూపొందించిన క్యాలెండర్ ఆకర్షణీయవంతంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆమె కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పికోఆప్షన్ సభ్యుడు షేక్ మహబూబ్‌పాషా, బిఆర్‌ఎస్ మండల నాయకుడు పల్లా రామచంద్రారెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ సుభాని, ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమలు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు న్యాయం చేస్తాం

### -బాధితులకు భరోసా కల్పించిన బలరాంనాయక్

మహబూబాబాద్,జనవరి16,ప్రభాతవార్త

గత రెండు రోజుల క్రితం జిల్లాలోని జమాండ్లపల్లి-కంబాలపల్లి మార్గ మధ్యలో ఆటో కారు ఢీకొని నలుగురు వ్యక్తులు మరణించిన సంఘటి విధితమే. అందులో ఇద్దరికి గాయాలు కాగా వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు స్థానిక జనరల్ ఆసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. సంక్రాంతి పర్వదినం రోజున



ఇలాంటి విషాదకర సంఘటన జరుగడం బాధాకరం అని కన్నీటిపర్యంతమయ్యారు. ప్రమాద సమయంలో కేసముద్రం అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యంగా ప్రవర్తించి అసభ్యంగా మాట్లాడడని తద్వారా ఇద్దరి ప్రాణాలు సైతం కోల్పోవల్సి వచ్చిందని వెంటనే అతనిపై చర్యలు తీసుకొని డియంహెచ్‌వోను ఫోన్‌లో కోరారు. కారు డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపడం వల్లనే ఇంతటి అనార్థం జరిగిందని అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషాదకర సంఘటను సిఎం రేవంత్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని వారికి భరోసా కల్పించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, పోలీస్‌లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎన్‌యుఐ జిల్లా అధ్యక్షుడు షేక్



రియాజ్‌అన్సారీ, సీనియర్ నాయకులు జెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎండి హరున్, ఎస్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రసాద్‌నాయక్, నాయకులు అరుణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# నేడే మండల సర్వసభ్య సమావేశం

మరిపెడ,జనవరి16,ప్రభాతవార్త

మరిపెడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు అధ్యక్షతన ఈ నెల 17న ఉదయం 10.30గంటలకు స్థానిక ఎంపిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడివో కేలోతు ధన్‌సింగ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు తమ ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా సకాలంలో హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశానికి డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ హాజరవుతారని తెలిపారు.

# మైనార్టీ పాఠశాల,కళాశాలల్లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్,జనవరి16,ప్రభాతవార్త

జిల్లాలో మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 2024-25సంవత్సరానికి ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో గల 5మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5నుండి 8వ తరగతిలో ప్రవేశానికి అర్హతగల విద్యార్థులు ఈ నెల 18నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9885983942/7396691373 నెంబర్లను గాని లేదా దగ్గర్లోని ఇతర మైనార్టీ గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని సూచించారు.

# పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి16,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్టిగార్డెన్ వెనుకభాగంలో 287, 255/1, 551 సర్వే నెంబర్‌లు గల భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని గౌతమబుద్ధ కాలని అధ్యక్షుడు, ఎమ్మార్పిఎస్ నాయకులు సూరుగు ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలు వేసుకున్న గుడిసెలలో పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అధికారంలో ఉన్న పార్టీ పెద్దలు, నాయకులు పేదల కష్టాలను గుర్తించి వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధం శ్రీరాములు, నెర్సుల ఉప్పలయ్య, వట్టం వీరభద్రం, పరికి సహదేవ, రమ, రాజేశ్వరి, భూపతిరావు, ప్రమీల, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టిటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనసన్మానం

గార్ల, జనవరి16 (ప్రభాతవార్త):

పిహెచ్‌డిలో డాక్టరేట్ సాధించిన, వైద్యవృత్తి పూర్తి చేసిన మండల పరిధి చిన్నకిష్టాపురం పంచాయితీ దేశ్యతండా గ్రామానికి చెందిన డాక్టర్ గంగావత్ వీరన్న, డాక్టర్ మాళోత్ సంధ్య,లను టిఎస్ టిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సొంతగ్రామం దేశ్యతండా గ్రామంలో ఉపాధ్యాయసంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈరునాయక్, నాయకులతో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మారుమూల గ్రామంలో పుట్టి పేదరికానికి చదువు అడ్డుకాదని డాక్టరేట్‌ను, వైద్యవృత్తిని పూర్తి చేయడం గ్రామానికి ఎంతో గర్వకారణం అన్నారు. గ్రామానికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో సభఅధ్యక్షులు భోజ్యానాయక్, భీముడు, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్ నాయక్, తదితరులున్నారు.

# యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



పెద్దవంగర,జనవరి 16,(ప్రభాతవార్త

మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో తెలంగాణ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు, విశిష్ట అతిధి స్థానిక ఎస్సై పిల్లల రాజులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో బారాజు రేవతికి మొదటి బహుమతి, కమటం సౌమ్యకు ద్వితీయ బహుమతి, గంగాధర్ సుజాతకు తృతీయ బహుమతులు అందజేశారు. అనంతరం న్యాయనిర్ణేతలైన కందుల బుచ్చన్న, తులసి వేణులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు కిరణ్‌చారి, ప్రధాన కార్యదర్శి వెల్మ బీరన్న, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి, ఉపసర్పంచ్ ఎం.శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుల్లపల్లి సదానందం, పంచాయతీ కార్యదర్శి మురళి, వార్డు సభ్యులు మల్లేష్, యూత్ సలహాదారుడు పాక అనిల్‌కుమార్, కోశాధికారి కుమ్మరి లక్ష్మణ్, గ్రామపెద్దలు బారాజు ఉపేందర్, ఎర్రగోర్ల రమేష్, ఎల్లయ్య, స్వామి, అరుణ్, సురేష్, ఉమేష్, పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## దీపక్‌రెడ్డిపై హత్యాయత్నం

పెద్దవంగర,జనవరి16,ప్రభాతవార్త

మండలంలోని కొరిపల్లి గ్రామంలో ఓ వ్యక్తిపై నలుగురు వ్యక్తులు ఒకేసారి దాడి చేసి గాయపర్చిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై పిల్లల రాజు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన సాకి రాములు, సాకి యాకయ్య అతని కుమారుడు సాయికుమార్, మహేష్ అనే వ్యక్తులు రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన తుమ్మ దీపక్‌రెడ్డి అనే వ్యక్తిపై సంక్రాంతి పండుగన అత్తగారి ఊరైన కొరిపల్లి గ్రామానికి కుటుంబంతో సహా వచ్చాడు. పాత గొడవలు మనసులో పెట్టుకొని తన భర్తపై కర్రలతో, కత్తులతో దాడి చేశారని ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని హత్యాప్రయత్నం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని దీపక్‌రెడ్డి భార్య తుమ్మ మహేశ్వరి పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## పురుగుల మందుతాగి మృతి

నర్సింహులపేట, జనవరి 16, ప్రభాతవార్త



పురుగులు మందుతాగి ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలోని వంతడుపల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....వంతడుపల గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్ 48సంవత్సరాలుగా అదే గ్రామంలో జీనవం కొనసాగిస్తున్నాడు. బతుకుదెరువు కోసం గత రెండు సంవత్సరాల క్రితం కోళ్ళఫారం పెట్టి నడిపిస్తున్న క్రమంలో లాభాలు రాకపోవడం,నష్టాల్లో నడుస్తున్నందున బార్యభర్తల మద్య తరచూ గొడవలు జరుగుతుండేవని ఇవన్నీ మనస్సున పెట్టుకుని పురుగుల మందు సేవించడంతో గమనించిన కుటుంబీకులు హుటాహుటీనా నీమ్సు అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.కాగ మృతునికి బార్య,ఇద్దరు కుమారులున్నారు. పెద్దకుమారుడు కార్తీక్‌రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తమ నైపుణాలను పెంపొందించుకోవాలి

గార్ల, జనవరి16 ప్రభాతవార్త:



గ్రామాలలో నిర్వహించే పోటితత్వ కార్యక్రమాలలో మహిళలు పాల్గొని తమ నైపుణ్యాలను సృజనాత్మకతను పెంపొందించుకోవాలని భారతీయ జనతాపార్టి నాయకురాలు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్బంగా ఎంపిటిసి నాగమణి ఆద్వర్యంలో గ్రామంలో మహిళలకు ముగ్గుల, డ్యాన్స్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా ఎంపిటిసి నాగమణి మాట్లాడుతు మహిళలలో సృజనాత్మకతను వెలికితీసి అన్నిరంగాలలో నిలదొక్కగలమని ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని సూచించారు. మహిళలను ప్రోత్సహించడానికి పలు కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలు ఇలాంటి పోటి కార్యక్రమాలలో పాల్గొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. వార్డుసభ్యులు గండు శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌ఐ కబ్బాకుల రమేష్‌దొర, మొకాళ్ళశ్రీను దొర, జబ్బు వీరస్వామి,దొర, ఎద్దు నాగేష్ ముదిరాజ్, జక్కుల రమేష్ యాదవ్, వాసం వినోద్‌దొర, పెనక దుర్గారావు దొర, గ్రామయూత్, తదితరులున్నారు.

## సమాజంలో ప్రాణదాతలుగా నిలుస్తున్న రెడ్‌స్టార్ డోనర్స్ క్లబ్

గార్ల, జనవరి16 ప్రభాతవార్త:



ఆసు పత్రులలో అనారోగ్యంతో కొట్టు మిట్టాడుతు అత్యవసర సమయాల్లో ఉన్న రోగుల సమాచారం అందిన వెంటనే రక్తదానం చేసి సమాజంలో రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ప్రాణ దాతలుగా నిలుస్తున్నందుకు సమాజం గర్వంచదగ్గదని, అభినందనీయమని మేజర్‌పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు, సొసైటి ఉపాద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్ స్ నాల్గవ వార్షికోత్సవాన్ని పురష్కరించుకొని మండలకేంద్రంలో రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆద్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు కులాలు, మతాలు తారతమ్యం లేకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రతిఒక్కరికి మేమున్నామని ముందుకు వచ్చి రక్తాన్ని అందించి ప్రాణాలను నిలబెట్టి కుటుంబాలకు బరోసా అందించడం కమిటి సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రంలో నలుమూలలకు విస్తరించి తమ సేవలు అందిస్తు వారికి ప్రత్యక్ష దైవాలుగా హృదయాల్లో నిలుస్తున్నారని సూచించారు. ఇదే స్పూర్తిగా భవిష్యత్‌లో మరింత సేవా కార్యక్రమాలను పెంచుకుంటు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి, సేవా కార్యక్రమాల్లో, రక్తదానకార్యక్రమాలలో యువత ముందుకు రావాలని సూచించారు. క్లబ్ కన్వినర్ చింత కొండల్‌రావు, కో కన్వినర్ వంగూరి ప్రణయ్ కృష్ణ,లు మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాల నుండి ఇప్పటి వరకు 540మంది రోగులకు రక్లదానం చేశారని, రక్తదానం చేసేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని, దాతల సహకారంతో క్లబ్ సేవలు మరింత విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ బాలకృష్ణ, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, వివిధ సంఘాల నాయకులు బి.నాగేశ్వరావు, రాజశేఖర్, శ్రీనివాస్, మహేష్, లోకేష్, డోనర్స్ కమిటి సభ్యులు కె.నరేష్, డప్పుశ్రీను, వి.మహేష్, కె.రాంబాబు, వి.రణదీర్, సాయి కుమార్, రాజేష్, నాగమణి, చింతమౌనిక, అఖిల, తదితరులున్నారు.

## సమసమాజ స్థాపనే ద్యేయంగా ఉద్యమించాలి

గార్ల, జనవరి16 ప్రభాతవార్త:

మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే లక్ష్యంగా ఉద్యమించిన జార్జిరెడ్డి కలలు కన్నా సమసమాజ దిశగా, శాస్త్రీయ విద్యావిధానమే ద్యేయంగా ఉద్యమించాలని పిడిఎస్‌యు మండల ప్రదానకార్యదర్శి మునగాల మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. జార్జిరెడ్డి 77వ జయంతి సందర్బంగా మద్దివంచ గ్రామంలో పిడిఎస్‌యు ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు దేశంలో నేడు కొనసాగుతున్న అసమానతలపై మతం ముసుగులో జరుగుతున్న దాఢులకు వ్యతిరేకంగా మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా జార్జిరెడ్డి స్పూర్తితో ఉద్యమించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు కె.పవన్, ప్రసాద్, వినయ్, పృద్విరాజ్, సతీష్, శ్రీను, వినయ్, సాయికుమార్, తదితరులున్నారు.

## తల్లితండ్రులను,పుట్టిన ఊరును మరువోద్దు

ఇనుగుర్తి,జనవరి 16, ప్రభాతవార్త



ఎంత పెద్ద ఉద్యోగం చేసినా,ఏ పదవిలో ఉన్నా కన్న తల్లితండ్రులను,పుట్టిన ఊరును మరువోద్దని స్వగ్రామం ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన పోలీసు ఉన్నతాధికారి డిఎస్పీ కందుకూరి నాగయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నర్సింహస్వామి దేవాలయంలో స్వామి కళ్యాణంను అంగరంగ వూభోవంగా జరిపించారు.అనంతరం స్వామి వారి దేవాలయం చుట్టు ఎడ్లబండిలో ప్రధక్షణలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...స్వగ్రామంలోని బంధువులు,ప్రజలు,స్నేహితుల మద్య ఇలా గడుపడం అనందాన్ని కలుగచేసిందన్నారు.

## పటిక,నల్లబెల్లం పట్టివేత : ఎస్సై క్రాంతి కిరణ్

నెల్లికుదురు, జనవరి 16, ప్రభాతవార్త

మండలంలోని కొండెంగలగుట్ట తండాలో పోలీసులు నిర్వహించిన దాడుల్లో పటిక,నల్లబెల్లంను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని కొండెంగలగుట్టతండాలో పటిక,నల్లబెల్లం నిల్వ ఉంచారని పోలీసులకు అందిన నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక ఏఎస్సై యాకయ్య పోలీసు సిబ్బందితో కలిసి మంగళవారం ఉదయం సమయంలో కొండెంగలగుట్టతండాలో దాడులు నిర్వహిస్తుండగా తండాకు చెందిన బానోతు చిన్నమాలు తండ్రి భద్రు ఇంటిలో నాటు సారాయి తయారు చేయడానికి ఉపయోగించే 10కింటాళ్ళ నల్లబెల్లం,4కింటాళ్ళ పటికను పట్టుకుని స్వాధీనం చేసుకోవడంతోపాటు సదురు వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు తెలిపారు.



## వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

పెద్దవంగర,జనవరి16,ప్రభాతవార్త

మండలంలోని గంట్లకుంట గ్రామంలో శ్రీ ఏనే రామస్వామి జాతరకు వేలాది భక్తులు తరలివచ్చారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సంక్రాంతిరోజున ఘనంగా నిర్వహించే ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుండి, ఇతర జిల్లాల నుండి భక్తులు తరలివచ్చారు. వచ్చే భక్తులకు దాత రావుల సత్యనారాయణ ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లను భక్తులకు ప్రసాదంగా అందించడం జరిగింది. భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై పిల్లల రాజు, భద్రతా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతల భాస్కర్, రావుల యాకయ్య, బండి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ జెండాగద్దెను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త
మండలంలోని మచ్చర్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ జెండా గద్దెను మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డితో కలిసి మంగళ వారం ఆవిష్కరించారు. పార్టీ గ్రామకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గద్దె ఆవిష్కరణ అనంతరం పార్టీ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డిలు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి



చేస్తామని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరం మచ్చర్ల మల్లన్న జాతరను సందర్శించిన ఎమ్మెల్యే ఆ తర్వాత మండలంలోని లైన్‌తండాలో నిర్వహించిన క్రీడోత్స వాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రీడోత్స వాల్లో విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# కోరుకొండపల్లిలో ముగ్గుల పోటీలు



కేసముద్రంరూరల్,జనవరి16,ప్రభాతవార్త

పల్లెసంస్కృతి పండుగ సంక్రాంతి పండుగ అని పండుగ వేళ ప్రతి ఇంటా సంతోషాలు విరబూయాలని ఎస్.ఐ వంశీధర్ అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ, ఎన్ఎఫ్ఐడబ్ల్యు మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించగా విజేతలకు ఎస్ఐ చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. ముగ్గుల పోటీల్లో దాసరి అలేఖ్య ప్రథమ బహుమతి, సబితా ద్వితీయ బహుమతి, మహాంకాళి హైమ తృతీయ బహుమతి, కన్సోలేషన్‌లుగా రాధిక, శ్రీనిధి, స్వరూప, సుస్మితలు గెల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగెల్లి జ్యోతిశ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి శేఖర్, కాంగ్రెస్ నాయకులు యాసాడి బాలాజిరెడ్డి, విద్యాకమిటి చైర్మన్ మంకాల సారయ్య, లయన్స్‌క్లబ్ సీనియర్ నాయకులు యర్రం శ్రీరాములు, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు బోనగిరి హైమావతి, వెంకటయ్య, కొమురయ్య, సురేష్, శ్రీనివాస్, న్యాయ నిర్ణేతలుగా ఆశాడి సంధ్యారాణి, కొరుమల్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సానిటేషన్‌పై దృష్టి సారించండి. మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సి పాలిటీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ అధికారులు, సానిటేషన్ సిబ్బంది ఇతర అధికారులతో చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, కమీషనర్ బి శ్రీనివాస్ ప్రత్యేక సానిటేషన్‌పై రివ్యూ సమావేశం నిర్వహించారు. జమ్మికుంట మున్సి పాలిటీ పరిధిలో ఎక్కడ కూడా సానిటేషన్‌పై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని చైర్మన్ రాజేశ్వర్‌రావు హెచ్చరించారు. రాజకీయంగా ఒడిదుడుకులు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధంలేదని, ప్రజలకు ఎవరు అందించవల్సిన సేవలు వారు అందించాలని, ఆదేశించే వారు అందుబాటులో లేరని ఇష్టారాజ్యంగా వ్యవహరించరాదని చైర్మన్ రాజేశ్వర్‌రావు పలువురు సిబ్బందికి చురకలు అందించారు. 30వార్డుల పరిధిలో మురికి కాల్వలు, వీదులలో పెరుకుపోయిన తడిచెత్త, పొడిచెత్త ఎప్పటికప్పుడు ఎత్తి పారపోయడంలో జాప్యం జరుగుతున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇక వర్షాలు కురిసే కాలం పోయిందని, దోమలు వీరవిహారం చేస్తున్నాయని, దోమలు అరికట్టేందుకు సానిటేషన్ పనులు మరింత వేగవంతం చేయాలని చైర్మన్ రాజేశ్వర్‌రావు సిబ్బందికి



సూచించారు. దీనికి తోడు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను, మున్సి పాలిటీ పరిధిలో ప్రాపర్టి టాక్స ఈనెల 30లోపు వందశాతం వసూలు కావాలని, దీనికి ఆయా క్షేత్ర పరిధిలో బిల్ కలెక్టర్లు పూర్తి బాధ్యత వహించవల్సి ఉంటుందని చైర్మన్ పేర్కొన్నారు. అన్ని వార్డులలో వాటర్ సప్లై, ప్రజలకు సరిపోయే విధంగా సరిపోతుందా...? ఎక్కడైన అవంతరాలు ఎదురౌతున్నాయా..? చూసుకోవాలని ఎప్పటికప్పుడు చర్యలు గైకొనాలని చైర్మన్ రాజేశ్వర్‌రావు సిబ్బందిని ఆదేశించారు. ఈ సమవేశంలో మేనేజర్ భూపాల్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణిలతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె బ్రతుకులో..
## విషాదం నింపిన బోగి పండుగ..
### గుండెపోటుతో కొలాటం ఆడుతున్న మహిళ మృతి..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా ఆదివారం బోగి పండుగ తెలుగు రాష్ట్రాలలో సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న తరుణంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో బోగి పర్వదినంలో భాగంగా మహిళలంతా ఉదయం 10 గంటల ప్రాంతంలో కొలాటాలు ఆడుతూ, పాడిపంటలను అందిస్తున్న ప్రకృతి దేవుళ్లను ఆరాధిస్తూ, కొలాట ఆట, పాటలు ఆడుతున్న ఆ మహిళల్లో ఒక్కసారిగా ఆ పల్లె బ్రతుకులో విషాదం చోటుచేసుకుని, గుండెపోటుతో మహిళ రైతుకూలీ మృతి చెందిన సంఘటన ఆ గ్రామంలో విషాదాన్ని నింపింది. ఆ కొలాట ఆట, పాటల దృశ్యాలు సోషల్ మీడియా మాధ్యమాలలో వైరల్ ఆవుతూ ఆడుతూ, పాడుతూ వచ్చిన ఆ మహిళ గుండెలు ఆగిపోయాయి. కల్వల గ్రామానికి చెందిన అంతడుపుల రాజమణి (47) అందరు మహిళలతో పాటు బోగి ఆటల్లో కొలాటం ఆడుతున్న వేళ ఒక్కసారిగా గుండెపోటు రావడంతో క్షణాలలో నేలపై కులవడిపోయింది. అక్కడ ఉన్న తోటి మహిళలు, గ్రామస్తులు హుటాహుటిన రాజమణిని హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికి రాజమణి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆ దుర్ఘటన తెలుసుకున్న రాజమణి భర్త సంపత్ కన్నీరు మున్నీరుగా విలపిస్తూ కుప్పకూలిపోయాడు. మృతురాలు రాజమణికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రాజమణి మృతితో కల్వల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో గ్రామాలలో మహిళలు కొలాటాలు, బతుకమ్మ ఆటపాటలు అనేక పూర్వ పల్లె పదాలను, వైభోగాలను మరోమారు పునికిపుచ్చుకున్నారు. ఈ సంక్రాంతి పర్వదినాన ఈ సంఘటన జరగడంతో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఈ మహిళ మృతి ప్రచార మాధ్యమాలలో అందరిని కంటతడి పెట్టిస్తుంది.




## సవితకు ఓయు డాక్టరేట్

కేసముద్రం రూరల్,జనవరి16,ప్రభాతవార్త
మండలంలోని కల్వల గ్రామానికి చెందిన చీకటి సవిత ఉస్మానియా యూనివర్సిటి నుండి డాక్టరేట్ పొందారు. సవిత ప్రస్తుతం మంచిర్యాల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో రసాయనశాస్త్ర విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. సింథసిస్ బయోలాజికల్ ఎవల్యూషన్ ఆఫ్ నోవెల్ హిటిరోసైక్లిక్ ట్రయాజోల్ అండ్ ఐసోగ్జాజోల్ డెరివేటివ్స్ అంశంపై చేసిన పరిశోధనలకు ఉస్మానియా యూనివర్సిటి వారు డాక్టరేట్ ప్రధానం చేసారు. డాక్టరేట్ పొందిన సవితను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, అధ్యాపక బృందం అభినందించారు.



## ఆదివాసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



గూడూరు, జనవరి 16, ప్రభాతవార్త
సంక్రాంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ మండలశాఖ ఆధ్వర్యంలో గూడూరులోని ఆదివాసీ కుటుంబాల మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో విజేతలైన వారికి మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు అందజేసారు. ప్రథమ బహుమతి గొప్ప యశ్వంత, ద్వితీయ, తృతీయ బహుమతులను పూనెం సుచరిత, పెనుక అనూషలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ దొర పొడుగు కృష్ణమూర్తి, పటేల్ చాపల నాగయ్య, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌తో పాటు అయిలబోయిన వీరయ్య, ముయ్యబోయిన వెంకన్న, ఊకె లక్ష్మయ్య, శ్రీరాములు, పూనెం సమ్మయ్య, రేగ సాంబయ్య, కొట్టెం వీరస్వామి, రవీందర్ పాల్గొన్నారు.

## రామాలయంలో అయ్యప్ప స్వాముల పూజలు



కేసముద్రం, జనవరి 16, ప్రభాతవార్త
కేసముద్రంలోని రామాలయంలో అయ్యప్పస్వామి దీక్షా స్వాములు పూజలు నిర్వహించారు. అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట జరగనున్న శుభతరుణంలో ప్రతి కుటుంబానికి శ్రీరామచంద్రుడి ఆశీస్సులు ఉండాలని వేడుకుంటూ అయ్యప్ప స్వాములు స్థానిక రామాలయంలో పూజలు జరపడంతో పాటు తమ దీక్ష ముగింపు సందర్భంగా ఇరుముడులు ధరించారు. అనంతరం శబరియాత్రకు తరలి వెళ్లారు. కేసముద్రంలో అయ్యప్ప దేవాలయం నిర్మించక ముందు అయ్య ప్ప స్వాములందరూ రామాలయంలోనే ఇరుమడులు ధరించేవారని గురు స్వామి శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అంబాల భాస్కర్, కంచు సురేందర్, అంబాల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# సంబురంగా సంక్రాంతి వేడుకలు

నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రజలు ఈ పండుగ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. మూడు రోజులు జరిగే ఈ పండుగ సందర్భంగా తెలుగు ప్రజలు వారి ఆచార సాంప్రదాయాలను పాటించి వేడుకలు నిర్వహించుకున్నారు. ముఖ్యంగా మహిళలు రకరకాల పిండివంటలు చేయడమే కాకుండా పండుగ ముందు పక్షం రోజుల నుంచే వారి ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులను వేసి అలరింప చేశారు. ముఖ్యంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతను తెలుపేవిధంగా ముగ్గులు వేసి ముగ్గుల మధ్యలో బొడ్డెమ్మలను ఉంచి రకర కాల చిరుధాన్యాలను పోశారు. కొన్ని గ్రామా లలో



మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వ హించారు. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలో నిర్వహించిన వవ్వుల అందాల పోటీలు ఎందరినో ఆకట్టుకున్నాయి. మహిళలందరు సాంప్రదాయ పద్ధతుల్లో ఎంతో సంతోషంగా ఈ పండుగను జరుపుకున్నారు.

**నల్లబెల్లిలో....**

మండలంలోని అన్ని గ్రామాలలో భోగి, సంక్రాంతి పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువ జామునుండే మహిళలు రంగవల్లి కార్యక్రమాలలో నిమగ్నమై గుమ్మం ముందు ఉన్న వాకిళ్లలో ముగ్గులు వేయడంతో పాటు గొబ్బెమ్మలు, భోగి మంటలు, ఏర్పాటు చేసుకొని ప్రతి ఇల్లు పండుగ వాతావరణంలా జరుపుకున్నారు. నూతన వరి ధాన్యంతో పిండి వంటలు చేసుకోవడంతో పాటు పాడిపశువులకు అన్నదాతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగతో ప్రతి గ్రామంలోని కుటుంబ సభ్యులు చేరడంతో జనసందోహంగా మారింది. ఆయా గ్రామాలలో రంగవల్లుల పోటీలు, వివిధ క్రీడల పోటీలు నిర్వహించుకొని మహిళలు, యువత ఆనందంగా గడిపారు.

# నీతి అయోగ్‌తో మండల ప్రగతి కనిపించాలి

**మొదటి పేజీ తరువాయి :**



పర్యటించి నప్పుడు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందు తున్నాయో లేదో క్షుణ్ణంగా పరిశీ లించాలని మండల సమావేశాలు నిర్వహిస్తూ నివేది కలను కోరాలన్నారు. ప్రధానంగా అంగ న్వాడి కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై దృష్టి పెట్టాలని అదేవిధంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల పనితీరును సమీక్షించాలన్నారు. గత అభి వృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం చేపడు తున్న అభివృద్ధిని క్షణ్ణంగా పరిశీ లించాలన్నారు. పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, వైద్య కేంద్రా లలో, విద్యుత్ కనెక్షన్లు, మరుగుదొడ్లు, నీటి సరఫరా తప్పని సరిగా ఉండాలన్నారు. అంటు వ్యాదులు ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గ్రామా లలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టా లని అధికారులు ప్రజలకు అందు బాటులో ఉండా లన్నారు. మండలంలో పర్యటి స్తామని పథకాల అమలు తీరును పరిశీ లిస్తామని, ఆస్పిరేషన్ బ్లాక్ కార్య క్రమం కార్య కలాపాల ప్రగతిని పరిశీలి స్తామన్నారు. రవాణా కమ్యూనికేషన్ రంగాల మెరుగుదలకు కావాల్సిన చర్యలు చేపట్టాలని, ఉపాధిక కల్పనకై యువతలో నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు శిక్షణా తరగతులు నిర్వ హించా లన్నారు. ఈ కార్య క్రమంలో జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్‌డిఓ సన్యాసయ్య, సిపిఓ సుబ్బా రావు, డిప్యూటి సీఈవో నర్సద, డిఈవో రామా రావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్య నారాయణ, గంగారం ఎంపిడివో అపర్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బండెనుక బండి కట్టి వీరన్న జాతరకు పోదాం

**-ఆకర్షణీయంగా ఎడ్ల బండ్ల రథాలు .. మేక రథం**

**-పోటెత్తిన భక్తజనం**

**-వీరన్నను దర్శించుకున్న మంత్రులు, మాజీ మంత్రులు, ప్రముఖులు**

భీమదేవరపల్లి, ప్రభాతవార్త :



అంగ రంగ వైభవంగా వీరన్న జాతర బ్రహ్మో త్సవాలు కొనసా గుతున్నాయి. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండలో వెలిసిన వీరభద్ర ఆలయంలో మకర సంక్రాంతిని పురస్కరించుకుని స్వామి వారికి ఏకాదశి రుద్రాభిషేకం పంచామృత నవర సాభిషేకం, బిల్వార్చన, రుద్ర పారాయణ పూజలు అర్చకులు నిర్వహించారు. బ్రహ్మో త్సవాల్లో భాగంగా సంక్రాంతి పర్వదినాన సమస్త బాధలు, పీడల నుండి విముక్తి, సమస్త భోగ భాగ్యాలతో, ఆయురారోగ్యాలతో కలిగి ఉండాలని దేవస్థానం చుట్టూ కొత్తపల్లి గ్రామస్తులు 70 నుండి 100 వరకు ఎండ్ల బండ్ల రథాలను దేవా లయం చుట్టూ తిరగడం వల్ల కన్నులవిందుగా రథోత్సవం జరిగింది. మాజీ ప్రధాని పి.వి



స్వగ్రామమైన వంగర పి.వి.రథం రథోత్సవంలో పాల్గొన్నది. రథోత్సవానికి ముందుగా అర్ధరాత్రి రెండు గంటలకే వేలేరు గ్రామం మేకల రథం స్వామి వారి ఆలయం ప్రదర్శణ చేయడం ఆన వాయితీ, మంగళవారం రోజున దేవీ దేవతల కళ్యాణ మహోత్సవంలో భాగంగా వసంత మండ పంలో నీలా లోహిత పూజ నల్లపూసలను అమ్మ వారికి ధరింపజేసి తదనంతరం పుష్ప ఉత్సవం అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి వారు తేజ రూపుడై భక్తులను అను గ్రహిస్తారని భావన.

**-బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మంత్రి పొన్నం అన్నదానం**

వీరభద్ర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భక్తజనానికి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

**-ఈటెల చేతులమీదుగా వృక్ష ప్రసాద మహోత్సవం**

గత ఏడు సంవత్సరాల నుండి కన్నారం గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన జొన్నవరెడ్డి సురేందర్‌రెడ్డి సంక్రాంతి పర్వదినాన వీరభద్ర దేవాలయ సన్నిధిలో వృక్షాలను ప్రసాదంగా అందజేయడం ఆన వాయితీగా మారింది. మాజీ మంత్రి ఈటెల రాజేందర్ చేతులమీదుగా వీరభద్ర భక్తజనానికి వృక్ష ప్రసాదం అందించడం జరిగింది. ఈ వృక్ష ప్రసాద కార్యక్రమాలు ద్వారా ప్రతి ఏటా లక్ష నుండి రెండు లక్షల మొక్కలను భక్తులకు ఉచితంగా అందించడం జరుగుతుందని వృక్ష ప్రసాద దాత జనపరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు.

**-వీరభద్రుని దర్శించుకున్న ప్రముఖులు**

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఈటెల రాజే ందర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్, జడ్పీచైర్మన్ సుధీర్, హనుమకొండ అదనపు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెండావరెడ్డి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఒడతల ప్రతాప్ దర్శించుకున్నారు.



## సంక్షేమ ఫలాలతో
# ఆర్థిక ప్రగతి కనిపించాలి

**మొదటి పేజీ తరువాయి :**



కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నా రు. మంగళ వారం ఐడి ఓసిలో విద్య పటిష్టతకు కృషి చేస్తున్న పలు సంక్షేమ శాఖల పనితీరును లోకల్ బాడీస్ అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌తో కలసి అధికారులతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వెనుకబడిన తర గతులు, షెడ్యుల్ కులాలు, మైనార్టీ, గిరిజన సంక్షేమం, గురుకులం, ఐటిఐ, కేంద్రీయ విద్యాలయాల్లో అమలు పరుస్తున్న విద్యాప్రగతిని మౌళిక వసతుల కల్పనను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యాప్రగతిని పెంచేం దుకు పాఠశాలల్లో సౌకర్యాలపై దృష్టి పెట్టాలన్నారు. నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఉత్తమ ఫలితాలకు ప్రణాళిక రూపొంది ంచుకోవాలని అవసరమైన చోట శిక్షకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు పాఠశాలల్లో వసతి గృహాలను సందర్శించి తనిఖీ చేయాలన్నారు. నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సి సంక్షమం, డిఆర్‌డివో సన్యాసయ్య, గిరిజన సంక్షేమ డిడి ఎర్రయ్య, బిసి సంక్షేమం నర్సింహాస్వామి, మైనార్టీ సంక్షేమం శ్రీనివాస్, ఐటిఐ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ముఖేష్‌కుమార్, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎస్సి కార్పోరేషన్ ఈడీ బాలరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కొత్తకొండ
# వీరభద్రస్వామి బండ్ల జాతర

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

కొత్తకొండ వీరభద్ర స్వామి దేవ స్థానంలో 14న భోగి, 15న మకర సంక్రాంతి జరుపుకోగా జిల్లాల నుండి కాక రాష్ట్ర నలుమూలల నుండి కొత్త



కొండ వీరభద్ర స్వామిని దర్శించు కోవడం కొన్ని ఏళ్ల నుంచి జరుగు తున్న ఆనవాయితీ బండ్ల జాతర నియోజవర్గంలోని ఏడు మండలాల నుండి జాతరకు అంగరంగ వైభవంగా ఎడ్ల బండ్లు కట్టుకొని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. జాతర 17న అగ్ని గుండాలతో ముగిసి, కొత్తకొండ వీరన్న ఐలోనికి వెళతాడని భక్తులు తెలిపారు. షాపులు మాత్రం నెలరోజులపాటు ఉంటాయని కొత్తకొండ వీరభద్రస్వామి ట్రస్ట్ పేర్కొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన దివ్యాంగుల సంక్షేమ సంఘం

ప్రభాతవార్త- కరీమాబాద్

నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షులు ఎండి. అజీమ్, వ్యవ స్థాపక గౌరవ అధ్యక్షులు అంబటి రాజేందర్‌ల ఆధ్వ ర్యంలో వరంగల్, హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ-మురళీధర్‌లను మర్యాద పూర్వకంగా కలిసి



దివ్యాంగుల తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి చేతుల మీదుగా రాష్ట్ర జిల్లా, దివ్యాంగుల సంఘల 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వరంగల్ జిల్లా కమిటి దివ్యాంగుల సమస్యల గుర్చి వినతిపత్రాన్ని అందించారు. ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణలోని దేవాలయాల్లో దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి దివ్యాంగులు వీల్‌చైర్లు లోపలికి వెళ్లే విధంగా ర్యాంపులు ఏర్పాటు చేయాలని, అన్ని దేవాలయాల్లోని టెండర్‌లలో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అటవీశాఖలో ఖాళీగా ఉన్న బ్యాంక్ లాగ్‌పోస్టులలో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి గై సతీష్, కోశాధికారి బత్తిని రాజు, ఉపా ధ్యక్షులు పాకాల మనోహర్, బిల్ల రమేష్, ఊరుగొండ అవోక్, సిరిపురపు రాజేశ్వర్, మహిళా కార్యదర్శులు అడ్డూరి వాణి, సంగి సునీత, సహాయక కార్య దర్శులు రచ్చ శ్రీధర్, అబ్దుల్ షబ్బీర్, నీలం రాజు, సబ్యులు పుప్పాల రమేష్, చెన్నూరి మహేష్, కోరాండ్ల సంపత్, దీకొండ సాయిరాం ఉన్నారు